


# నవభూమి

## జిల్లా అనుబంధం

16 ఆగస్టు,2025 శనివారం పేజిలు:3

www.epaper.navabhoomi.in

# అభివృద్ధి పథంలో భద్రాద్రి జిల్లా

- సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో
- అభివృద్ధి పథంలో భద్రాద్రి జిల్లా: మంత్రి తుమ్మల



**కొత్తగూడెం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** బ్రిటీష్ పాలన నుంచి విముక్తి కోసం స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన వేలాది మంది అమరుల త్యాగఫలం మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని, మహాత్మా గాంధీ నాయకత్వంలో సాగిన పోరు బాటలో నేల కొరిగిన అమరులకు నివాళి అర్పిస్తూ, ప్రజలకు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు 79 వ భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెం ప్రగతి మైదానం లో అయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రీ రాముడు సీతమ్మ తల్లితో కలిసి త్రేతాయుగంలో నడయాడిన పుణ్య భూమి, సిరులు తల్లి సింగరేణి పుట్టినిల్లు, జాతికి వెలుగులు అందించే పాల్వంచ కే టీ పీ ఎస్,దేశ శాస్త్ర సాంకేతిక రంగాల్లో కీలకమైన హెవీ వాటర్ ప్లాంట్,దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన ఐ.టీ.సీ పేపర్ కర్మాగారం, గోదారమ్మ, కిన్నెరసాని పరవళ్ళతో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అత్యధిక అటవీ విస్తీర్ణంతో, దేశ మూల వాసులైన ఆదివాసులు ఉన్న జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పారిశ్రామికంగా మాంచెస్టర్ ఆఫ్ తెలంగాణ గా ఏకో టూరిజం కేరాఫ్ గా నిలిచిందని మంత్రి గుర్తు చేశారు. 1969 తొలి తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూది రణం చేసిన వీర భూమి" అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో భద్రాద్రి కొత్తగూడెం అబివృద్ధి లో దూసుకుపోతోందన్నారు. ఉమ్మడి జిల్లా సశ్య శ్యామలం



చేసే సీతారామ ప్రాజెక్టు ను గత ఆగస్ట్ 15 న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశామని, పెండింగ్ పనులు కోసం సవరించిన అంచనాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. గోదావరి కృష్ణ నదుల అనుసంధానం గా రాజీవ్ లింక్ కెనాల్ ప్రారంబించామని, దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెం లో ఏర్పాటు చేశామన్నారు. రామాలయం అబివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి 34 కోట్లు మంజూరు చేశారని,గోదావరి వరదలకు అడ్డుకట్ట గా కరకట్ట విస్తరణ పనులు సాగుతున్నాయని భద్రాచలం వద్ద గోదావరి పై రెండో బ్రిడ్జి ప్రారంభించామని, పాండురంగాపురం నుంచి మల్కాన్ గిరి వరకు రైల్వే లైన్ మంజూరు కాగా భక్తులు సౌకర్యార్థం సారపాక వరకు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని, కొత్తగూడెం నుంచి కిరండోల్ రైల్వే కనెక్టివిటీ తో భద్రాచలం రామాలయం దర్శనముకు వచ్చే భక్తులకు సౌకర్యంతో పాటు ఎకో టూరిజం కు రైల్వే కనెక్టివిటీ కీలకం అవుతుందన్నారు. ఆదివాసుల చరిత్ర సంస్కృతి నాగరికత సమాజానికి తెలిసేలా ట్రైబల్ మ్యూజియం భద్రాచలం లో ఏర్పాటు

కొత్తగూడెం లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఫీజుబిలిటీ రిపోర్ట్ ఆధారంగా వారి సూచనలకు తగ్గట్టుగా భూ సేకరణ చేసి ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు అడుగులు వేస్తున్నట్లు వెల్లడించారు అశ్వారావు పేట లో కొబ్బరి పరిశోధన



కేంద్రం, కొత్తగూడెం లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి కి ప్రతిపాదన చేశామని. పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు 93 కోట్లతో చేస్తున్నామన్నారు. తెలంగాణ రైతు రాజ్యం గా మార్చామని, ఒక లక్షా78 వేల 380 మంది రైతులకు 318 కోట్ల 69 లక్షలు రైతు భరోసా పథకంలో రైతు ఖాతాల్లో జమ,రైతు బీమాలో వార్షిక ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తూ ఒక లక్షా 8 వేల 223 రైతులకు భీమా చేయగా మరణించిన 698 రైతు కుటుంబాలకు 5 లక్షల చొప్పున 34 కోట్ల 90 లక్షలు ఆర్థిక సాయం అందజేత,రైతు రుణమాఫీ పథకంలో 63 వేల 614 మంది రైతులకు 455 కోట్ల 33 లక్షలు మూడు విడతల్లో రుణమాఫీ చేసినట్లు వివరించారు. ఆయిల్ పామ్,కోకో సాగులో యావత్ తెలంగాణ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హబ్ గా మారిందని, జిల్లాలో 75 వేల 920 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగులో ఉందని, డ్రిప్ ఇరిగేషన్ లో ఎస్సీ ఎస్టీ రైతులకు వంద శాతం బీసీ మరియు ఇతర రైతులకు 90 శాతం సేద్య పరికరాల పై రాయితీ ఇస్తునామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జీతేష్ వి పాటిల్, ఎస్పి రోహిత్ రాజు,అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణుగోపాల్, డిఆర్డిఏ పిడి విద్యాచందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# జీవిద్దాం రండి... అవయవదానంతో పునర్జన్మ

**ఖమ్మం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** 'మీరు చనిపోయినా మీ కళ్లు అందమైన అమ్మాయిల్ని చూడాలని కోరుకుంటున్నారా! అయితే నేత్రదానం చేద్దాం..' అనేది ఇటీవల వెలుగులోకి వచ్చిన ఒక ప్రకటన సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అయిన ఈ ప్రకటన యువతలో నేత్రదానంపై అవగాహన తీసుకొచ్చింది ఈ ప్రకటన. యువతను ఆలోచింప చేసిందనడంలో అతిశయోక్తి లేదు. మరి కేవలం కళ్లను దానం చేస్తే అందమైన లోకాన్ని చూడొచ్చు. మరి చనిపోయినా మళ్లీ బతకడం ఎలా? దీనికి కూడా అవకాశం ఉంది. అదే అవయవదానం, వైద్య పరిభాషలో బ్రెయిన్ డెడ్ అయిన, లేదంటే చనిపోయిన వ్యక్తుల అవయవాలను నిమిషాల వ్యవధిలో వేరొకరికి అమర్చడం ద్వారా ఇతరులకు పునర్జన్మ ప్రసాదించి, తద్వారా చనిపోయినా జీవించి ఉండొచ్చు.

**అవసరమైన వారికి అమర్చి..**

ఖమ్మంలో అవయవాల (ట్రాన్స్‌ప్లాంటేషన్ ) జరగకపోయి నా హైదరాబాద్ లాంటి నగరాల్లో వీటికి సంబంధించి కో ఆర్డినేటర్లు ఉంటారు. వీరు ఆస్పత్రిలో బ్రెయిన్డ్ కేసుల సమాచారాన్ని స్వచ్ఛంద సంస్థలకు అందజేస్తారు. వారు వచ్చి మృతుడి కుటుంబీకులతో మాట్లాడి అవయవదానానికి ఒప్పిస్తారు. వారు అంగీకరిస్తే మృతుడి అవయవాలను అవసరమైన బాధితులకు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తారు. మూత్రపిండాలు, కళ్లు, కాలేయం, గుండె లాంటి అవయవాలు అవసరమైన రోగులు ముందుగానే రిజిస్ట్రేషన్ చేయించుకుని తమకు ప్రాణం పోసే వారి కోసం ఎదురుచూస్తుంటారు.

**బ్రెయిన్‌డెడ్ అయితే...! -**

ప్రమాదాలు జరిగినప్పుడు కొన ఊపిరితో ఉండగా ఆస్పత్రులకు తీసుకొస్తుంటారు. ఆ వ్యక్తిని బతికించేందుకు వైద్యులు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తారు. కానీ ఒక్కోసారి పరిస్థితి చేయిదాటి క్షతగాత్రులు బ్రెయిన్ డెడ్ అవుతుంటారు. (బ్రెయిన్ డెడ్ అంటే మెదడు పనిచేయడం ఆగిపోతుంది. అంటే వ్యక్తి చనిపోయినట్లేనని డాక్టర్ల నిర్ధారణ చేస్తారు) అలాంటప్పుడు వారి అవయవాలు 12 గంటలలోపు మరో వ్యక్తికి అమర్చాలి. అప్పటి వరకు వాటిని జాగ్రత్తగా భద్రపరుస్తారు. ఖమ్మం జిల్లాలో ఓ నేత్ర, అవయవ, శరీరదానాల సంఘం ఆధ్వర్యంలో 14 మృతదేహాలను మెడికల్ కాలేజీ విద్యార్థుల అధ్యయనం కోసం దానం చేశారు. ఇంకా 16మంది తమ శరీరాన్ని దానం చేసేందుకు అంగీకారాన్ని తెలిపారు. ఇక సత్తుపల్లి నుంచి ఒకరు, భద్రాద్రి జిల్లా రామవరం నుంచి ఒకరు, ఖమ్మం నుంచి



ఇద్దరు జీవనధార యాప్‌లో నమోదు చేసుకున్నారు. ఇక జిల్లాలో ఇప్పటి వరకు వేలాది మంది నేత్రాలను దానం చేశారు.

**వయసుతో సంబంధం లేదు**

అవయవాలను దానం చేసేందుకు వయసుతో సంబంధం లేదు. ఎవరైనా ఎప్పుడైనా తమ అంగీకారాన్ని తెలుపుతూ పత్రాన్ని ఇవ్వొచ్చు. దీనికి సంబంధించిన నమోదు ప్రక్రియ చాలా సులభంగా ఉంటుంది. తాము అవయవదానం చేయాలనుకుంటున్నామంటూ ఫౌండేషన్‌ను ఆశ్రయించి అంగీకారపత్రం ఇస్తే చాలు వారు పూర్తి చిరునామాతో సహా సమాచారాన్ని తీసుకుని డోనర్ కార్డును ఇస్తారు. అయితే కచ్చితంగా ప్రతీ ఒక్కరూ ఈ విషయాన్ని తమ కుటుంబీకులకు తెలపాల్సి ఉంటుంది. ప్రస్తుతం చాలామంది కుటుంబాల్లో అవగాహన లేకపోవడం కారణంగా జిల్లాలో ఈ కార్యక్రమం ముందుకు రావడం లేదని తెలుస్తోంది.

**ఎవరైనా ముందుకు రావొచ్చు: డాక్టర్ కంభంపాటి నారాయణరావు, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు**

కిడ్నీ, కాలేయం లాంటి అవయవాలు సరైనసమయంలో దొరక్క ఎంతోమంది మృత్యువాత పడుతున్నారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నా.. అవయవదానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి. ఓ మంచి పనిచేసేందుకు వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా అవయవదానం చేసేందుకు అంగీకారం తెలపొచ్చు. అవయవదానానికి ప్రత్యేకంగా జీవన్‌దార యాప్‌లో నమోదు చేసుకోచ్చు.

ఇంకా అవగాహన పెంచాలి: మాధవరపు నాగేశ్వరరావు, తెలంగాణ నేత్ర, అవయవ, శరీరదానాల సంఘం నాయకుడు జిల్లాలో యువతకు, ప్రజలకు అవయవదానంపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉంది. ఎవరైనా శరీరాన్ని, అవయవాన్ని దానం చేస్తే ఆ విషయాన్ని కుటుంబీకులకు తెలియజేయాల్సి ఉంది. అలా లేనిపక్షంలో ఆ వ్యక్తి కుటుంబీకులతో మరణం తర్వాత ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు.

# ఐటీడీఏ ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

# ఉత్తమ సేవా పురస్కారం అందుకొన్న రేషన్ షాపు, జీసీసీ పెట్రోల్ బాంక్ బాలు నాయక్



**అన్నపురెడ్డిపల్లి ఆగష్టు 15 నవభూమి:** మండలంలో ఉత్తమ రేషన్ షాప్ డీలర్, జీసీసీ పెట్రోల్ బంక్ విధినిర్వహణలో భాగంగా ఐటీడీఏ పీవో రాహుల్ చేతులమీదగా అన్నపురెడ్డిపల్లి ప్రభుత్వ ఉద్యోగి అయిన భూక్య బాలు నాయక్‌కు ప్రజా సేవకు తమ విధులను అంకితభావంతో నిర్వర్తించినందుకు ఐటీడీఏ పిఓ ప్రశంసాపత్రం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అందజేసి సత్కరించారు

# గుండాల మండలంలో ఎగిరిన ముువ్వెన్నల జెండా







**గుండాల ఆగష్టు 15 నవభూమి:** గుండాల మండలం లో 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అన్ని ప్రభుత్వం ప్రవేట్ కార్యాలయల్లో జాతీయ జెండా నూ అధికారులు ఎగురవేశారు. పాఠశాల ల్లో పోలీస్ స్టేషన్ ల్లో జాతీయ జెండా ఎగురవేశారు. పోలీస్ స్టేషన్ ల్లో సిఐ రవీందర్ జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ రషీద్ జెండా ఆవిష్కరించారు. ఎంపిడిఓ కార్యాలయం ల్లో ఎంపిడీఓ జెండా ఎగురవేశారు. గుండాల జిల్లా పరిషత్ హైస్కులు, ప్రార్ధమీకొన్నత పాఠశాల లో హెడ్ మాస్టర్ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, అధికారులు, రాజకీయ నేతలు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు

# ఇల్లెందులో జెండా ఎగురవేసిన డిసిహెచ్ఎస్ డాక్టర్ జి.రవిబాబు



**ఇల్లెందు ఆగష్టు 15 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగినాయి. ఈ ఈ వేడుకలో జిల్లా వైద్య విధాన పరిషత్ అధికారి డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు పాల్గొన్నారు. ఆయన ఇల్లందు వైద్యశాలలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ పూర్తి ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న ఇల్లందు వైద్యశాలను ఏజెన్సీ వాసులకు అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు తెలిపారు. స్వతంత్రం కోసం అమరులైన వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, హెడ్ నర్సులు, ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్స్, సూపర్వైజర్ సిబ్బంది పాల్గొన్నారు

# యువతకు టీ షర్టులు, విద్యార్థులకు పెన్నుల అందజేత

- స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మహంకాళి రామారావు
- నవోదయ సీటు సాధించిన విద్యార్థినికి సత్కారం



**బూర్గంపాడు ఆగస్టు 15 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలోని ఇరవైండి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు పాఠశాలలోనీ విద్యార్థులకు పెన్నులు, గ్రామంలోని యువత సత్తి లెవెన్ గ్రూపునకు క్రీడలకు సంబంధించిన టీ–షర్టులు అందజేయడం జరిగింది. అనంతరం ఇరవెండి గ్రామానికి చెందిన విద్యార్థిని నీరుడు ప్రభాకర్ రావు–మంజుల కుమార్తె నీరుడు ప్రజ్వల ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ మొదటి ప్రయత్నంలోనే నవోదయలో సీటు సాధించినందుకుగాను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ నేపథ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు



సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలోని యువతను,విద్యార్థులను ప్రోత్సహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘం అధ్యక్షులు మహంకాళి రామారావు మాట్లాడుతూ 79వ స్వతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామంలోని విద్యార్థులు నీరుడు ప్రజ్వలను ఆదర్శంగా తీసుకోని తమలోని ప్రతిభను చాటాలని తెలిపారు. యువత చెడు మార్గాలకు లోనవ్వకుండా ఎంచుకున్న ఆశయం కొరకు కష్టపడి పని చేయాలని అన్నారు. గతంలో అదే పాఠశాలలో చదువుకున్న చిన్ననాటి జ్ఞాపకాలను తెలుపుతూ చక్కని వాతావరణంలో పాఠశాలను ముందుకు సాగిస్తున్న ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. గ్రామంలోని యువతకు విద్యార్థులకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ నెంబర్ నీరు నాగరాజు బీసీ సంఘం ఉపాధ్యక్షులు మెండే చంద్రశేఖర్ యాదవ్, ఆకుల రఘు, ఆకుల వెంకటకృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# హీల్ గౌతమ్ మోడల్ స్కూల్‌లో స్వతంత్ర దినోత్సవ వేడుక





**భద్రాచలం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక శాంతి నగర్ కాలనీ నందు గల హీల్ గౌతమ్ మోడల్ స్కూల్ లో జెండా వందన కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా శ్రీ తాళ్లూరి పంచాక్షరయ్య మాట్లాడుతూ స్వతంత్రం సిద్ధించడానికి ఎంతోమంది మహానీయుల త్యాగఫలమే స్వసంత్రం రావటానికి కారణమని అన్నారు ఈ సందర్భంగా మహనీయుల పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్త సత్య నారాయణ రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తిప్పన సిద్దులు. రిటైర్డ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, హీల్ కమిటీ మెంబర్ వనం రాజేశ్వరరావు మరియు పాఠశాల కరెస్పాండెంట్ మణికంఠ జయన పాల్గొన్నారు..ఈ సందర్భంగా పిల్లలు ఉత్తేజితులై వారిలో దేశ భక్తి పెంపొందే లా ఉద్విగ్నంగా ఉపన్యసించిన వారికి కరెస్పాండెంట్ మణికంఠ జయన గ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థులకు పూర్వ విద్యార్థులు నగదు బహుమతుల అందజేత

**తిరుమలాయపాలెం నవభూమి ఆగస్టు 15–** మండల పరిధిలోని కొక్కిరేణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ప్రథమ ద్వితీయ విద్యార్థులకు పూర్వ విద్యార్థులు నగదు బహుమతులు అందజేశారు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆ పాఠశాలలో 1996 నుండి 2001 సంవత్సరంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసించిన సుమారు 40 మంది విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు ఏదో ఒక విధంగా సహాయ పడాలనే దృఢ సంకల్పంతో పూర్వ విద్యార్థులు బ్యాంకు ఖాతాను ప్రారంభించి ప్రతినెల ప్రతి పూర్వ విద్యార్థి కొంత నగదును బ్యాంకులో జమ చేస్తూ ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆ పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధించిన ప్రథమ ద్వితీయ విద్యార్థులకు బహుమతులు అందించేందుకు 15,000 రూపాయల చెక్కును పూర్వ విద్యార్థులు అందించడం పాఠశాల ఉపాధ్యాయులను గ్రామస్తులను అబ్బురపరిచింది అంతేకాకుండా పాఠశాల విద్యార్థులు ఎవరికైనా ఆపద వస్తే లేదా ఏదైనా శుభకార్యం జరిగితే వారికి సహాయం చేసేందుకు ఆ బ్యాంకు ఖాతా నుండి డ్రా చేయడం జరుగుతుందని పూర్వ విద్యార్థులు తెలిపారు అందరూ కలిసిమెలిసి ఒకరికొకరు సహకరించుకుంటూ పదిమందికి ఆదర్శంగా కొక్కిరేణి పాఠశాల పూర్వ విద్యార్థులు నిలుస్తున్నారని



కొక్కిరేణి గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులైన డి వేణు పి పుల్లారావు పి లక్ష్మణ్ మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలకు ఏదో ఒకటి చేయాలని ఆలోచనతో ఒక కంప్యూటర్ను అందించామని తెలిపారు విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి ఉత్తీర్ణత శాతం పెరగాలని దుడ సంకల్పంతో నగదు బహుమతులు అందిస్తున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి శివకుమార్ పూర్వ విద్యార్థులు ప్రవీణ్ బి వంశీ డి వెంకట్రావు జై లలిత కే సువాసిని కే వీరభద్రం పి రమేష్ ఎం రామాచారి ఆర్ రవీందర్ ఆర్ వీరభద్రం పాల్గొన్నారు

# ఇంటెలిజెన్స్ అధికారికి ప్రశంసాపత్రం



**గుండాల ఆగస్టు 15 నవభూమి:** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం ప్రగతి మైదానం నందు ఆళ్లపల్లి గుండాల మండల పరిధిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఇంటలిజెన్స్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న సపావత్ సోమన్న హెడ్ కానిస్టేబుల్ కి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందించడం జరిగినది.

# చామకూరి గాయత్రికి ప్రోత్సాహక బహుమతులు అందించిన పిండిప్రోలు గ్రామవాసులు

## పదో తరగతిలో పాఠశాల ప్రథమ స్థానం, మండల స్థాయిలో ద్వితీయ స్థానం



**తిరుమలాయపాలెం నవభూమి ఆగస్టు 15-** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024... 2025 లోపదవ తరగతి ఉత్తీర్ణతలో ప్రథమ స్థానాలలో వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరిగింది ప్రథమ స్థాయి మార్కులు సాధించిన  చామకూరి గాయత్రి గత సంవత్సరం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షలలో మండలంలో రెండవ స్థానం పిండిప్రోలు హైస్కూల్లో మొదటి స్థానం వచ్చినందుకు గాను పాఠశాల హెడ్మాస్టర్ ఎంబీఎన్ జ్యోతి, పాఠశాల సిబ్బంది చామకూరి గాయత్రిని అభినందించినారు. పట్టుదలతో ప్రభుత్వ పాఠశాలలో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించినందుకు మండలంలో రెండో స్థానం సాధించినందుకు పిండిప్రోలు గ్రామ వాసులు స్వాతంత్ర్య సమరయోధులు తాతా కృష్ణమయ్య కమలమ్మ దంపతులు 5000 రూపాయలు, మాజీ పట్వారి కీర్తిశేషులు మా రావూరి జితేందర్ పుష్ప దంపతులు ఐదువేల రూపాయలు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు  ఎం బిఎన్ జ్యోతి, టీ తులసి, వి వేణు, ఎస్ సుజాత, పి లలిత, టి సునీత, వలి, ఉమారాణి లక్ష్మణ్, గ్రామ పెద్దలు తాతా రవీందర్, రావూరి యాకోబ్ రావు, అడ్వకేట్ కల్లూరు శరత్, మాజీ ఎంపిటిసి పులిగుజ్జు వెంకటేశ్వర్లు  పాల్గొన్నారు

# సొసైటీలో జెండా ఎగురవేసిన అధ్యక్షులు లక్కినేని

**టేకులపల్లి ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి :** టేకులపల్లి మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టేకులపల్లి లోని బేధం పొడి సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షులు లక్కినేని సురేందర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఘనంగా స్టెల్లా మేరీస్ స్కూల్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## ■ జాతీయ జెండాను ఎగురువేసిన ఫాదర్ ఆంటోనీ








**బూర్గంపాడు ఆగస్టు 15 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలో మొరంపల్లి బంజర గ్రామంలోని స్టెల్లా మెరిస్ స్కూల్ నందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మొరంపల్లి బంజర ఆర్ సి ఎం చర్చ్ ఫాదర్ రెవరెండ్ ఆంటోనీ హాజరైనారు ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి తదనంతరం జాతీయ గీతాలను ఆలపించారు. ఆంటోనీ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు, విద్యార్థులకు వారు తెలియజేశారు. ఐక్యమత్యమే మహాబలమని ఐక్యతతో ఉంటే ఏదైనా సాధించవచ్చు అని కులాలు మతాలు భేదం లేకుండా ఆనాడు ఎంతోమంది స్వాతంత్రం కోసం ఐక్యత ఉండి స్వాతంత్ర దేశంగా సంపాదించుకున్నారు. ఎంతోమంది ప్రాణ త్యాగాల వల్ల ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిందని వారు తెలియజేశారు ఈ సందర్భంగా స్టెల్లా మెరిస్ ప్రిన్సిపాల్ సిస్టర్ సుమలత మాట్లాడుతూ బానిసత్వం నుండి విడుదల పొందుకొని స్వాతంత్ర భారతదేశం గా సంపాదించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని భారతీయురాలుగా పుట్టినందుకు గర్వంగా ఉందని ప్రతి ఒక్కరూ భారతదేశాన్ని గౌరవించేవారుగా ఉండాలని విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి మహనీయుల త్యాగాలను మర్చిపోకుండా, వారి బాటలో నడవాలని ఉన్నతమైన స్థాయిలో ఉండి ఈ దేశానికి పేరు తెచ్చేవారుగా ఉండాలని వారు తెలియజేశారు. చక్కగా విద్యార్థులు దేశభక్తి గీతాలతో మరియు కళాకృత్యాలతో నాట్యాలు చేసి ఈ దేశ గౌరవాన్ని చాటారు. విద్యార్థులు దేశం కోసం వారు ఇచ్చిన ఉపన్యాసం నృత్యాలను ఆంటోనీ, వీక్షించి జడ్జిగా వ్యవహరించి తదనంతరం బహుమతులను వారికి అందజేసి ప్రోత్సాహపరిచారు. నేటి బాలులే రేపటి పౌరులని వారికి గుర్తు చేసి మంచిగా చదివి ఈ దేశానికి గర్వకారణంగా ఉండాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ ఆంటోని సిస్టర్స్ సుమలత సిస్టర్ మేరీమెర్సి ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు

# ఐటీడీఏ ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

## ■ ఐటీడీఏ పీవో బి రాహుల్







**భద్రాచలం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** భారత స్వంతంత్ర పోరాటం లో దేశ సమగ్రతకు సర్వతోముఖాభివృద్ధికి అహర్ని శలు కృషి చేసి ఆసువులు బాసిన మన జాతి పిత మహాత్మాగాంధీ, పపండిత జవహర్ లాల్ నెహ్రూ లాంటి మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సాదించుకున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు 79 వ భారత స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలోని ఆవరణలో యూనిట్ అధికారుల సమక్షంలో పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జాతీయ పథకాన్ని ఈ సందర్భంగా అధికారులకు, ఇతర శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు, విద్యార్థినీ విద్యార్థులకు 78వ భారత స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలుపుతూ, ఆయన మాట్లాడుతూ భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, దేశ భక్తులందరికి అలాగే స్వేచ్ఛకై తిరుగుబాటు చేసిన త్యాగ ధనులు అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ వంటివారు మనకు ఆదర్శ ప్రాయంగా ఉండాలని, మహనీయుల ఆశయాలు త్యాగల స్ఫూర్తి తో ప్రపంచ దేశాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు ఆదర్భంగా నిలుస్తున్నాయని, వేల సంవంత్సరాల చారిత్రిక సాంస్కృతిక వైభవంతో భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచి సామరస్య సహనమే మౌలిక లక్షణాలతో పయనిస్తున్న మనదేశ చరిత్రలో ఇది ఒక మైలు రాయని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజన్సీ ప్రాతంలో ప్రాచీన సంస్కృతీ సాంప్రదాయలతో జీవిస్తున్న గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆశయంతో విద్యా, వైద్యం, ఇంజనీరింగ్, వ్యవసాయం, మౌలిక వసతులు సాగునీరు. త్రాగు నీరు, స్వయం ఉపాధి తదితర రంగాలలో సర్వతోముఖాభివృద్ధికి కృపి చేసే ప్రక్రియలో నాకు అవకాశం కలిగినందులకు ఎంతో సంతోషిస్తున్నాను. భారత స్వంతంత్ర పోరాటం లో దేశ సమగ్రతకు సర్వతోముఖాభివృద్ధికి అహర్ని శలు కృషి చేసి ఆసువులు బాసిన మన జాతి పిత మహాత్మాగాంధీ, పపండిత జవహర్ లాల్ నెహ్రూ లాంటి మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సాదించుకున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు 79 వ భారత స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలోని ఆవరణలో యూనిట్ అధికారుల సమక్షంలో పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జాతీయ పథకాన్ని ఈ సందర్భంగా అధికారులకు, ఇతర శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు, విద్యార్థినీ విద్యార్థులకు 78వ భారత స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలుపుతూ, ఆయన మాట్లాడుతూ భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, దేశ భక్తులందరికి అలాగే స్వేచ్ఛకై తిరుగుబాటు చేసిన త్యాగ ధనులు అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ వంటివారు మనకు ఆదర్శ ప్రాయంగా ఉండాలని, మహనీయుల ఆశయాలు త్యాగల స్ఫూర్తి తో ప్రపంచ దేశాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు ఆదర్భంగా నిలుస్తున్నాయని, వేల సంవంత్సరాల చారిత్రిక సాంస్కృతిక వైభవంతో భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచి సామరస్య సహనమే మౌలిక లక్షణాలతో పయనిస్తున్న మనదేశ చరిత్రలో ఇది ఒక మైలు రాయని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజన్సీ ప్రాతంలో ప్రాచీన సంస్కృతీ సాంప్రదాయలతో జీవిస్తున్న గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆశయంతో విద్యా, వైద్యం, ఇంజనీరింగ్, వ్యవసాయం, మౌలిక వసతులు సాగునీరు. త్రాగు నీరు, స్వయం ఉపాధి తదితర రంగాలలో సర్వతోముఖాభివృద్ధికి కృపి చేసే ప్రక్రియలో నాకు అవకాశం కలిగినందులకు ఎంతో సంతోషిస్తున్నాము అన్నారు.

# మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







**తిరుమలాయపాలెం నవభూమి ఆగస్టు 15-** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం తిరుమలాయపాలెం మండలంలో ఘనంగా నిర్వహించారు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ కూచిపూడి జగదీష్ తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లూధర్ విల్సన్ ఇందిరా క్రాంతి పథకం కార్యాలయంలో మండల అధ్యక్షురాలు షేక్ నస్రిన్ ప్రాథమిక కొక్కిరేణి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారి డిప్యూటీ తహసిల్దార్ ఆర్ సుధీర్ కస్తూర్బా కళాశాలలో ప్రత్యేక అధికారి రమాకుమారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కృపా ఉష శ్రీ ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు సొసైటీ కార్యాలయాల్లో సొసైటీ చైర్మన్లు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పరాయిపాలనుకు వ్యతిరేకంగా ఎంతోమంది తమ ప్రాణాలను అర్పించి స్వాతంత్రం తీసుకొచ్చారని గుర్తు చేశారు సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని భారతదేశం నుంచి పారద్రోలేందుకు కుల మత జాతి వివక్ష లేకుండా ఐక్యంగా ముందుకు సాగారని వారి సేవలను కొనియాడారు. మన దేశ స్వాతంత్ర సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని వారు గుర్తు చేశారు.

# సెయింట్ ఆంటోని పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు





**జూలురుపాడు, ఆగస్ట్ 15 (నవభూమి ప్రతినిధి)-** స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సెయింట్ ఆంటోనీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బానోత్ వెంకటేశ్వర్లు విచ్చేశారు. పాఠశాల విద్యార్థులు బ్యాండ్ తో ఘనస్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ బానోత్ వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల బోధించిన విషయాలను అవగతం చేసుకుని అభివృద్ధిలోకి రావాలని కోరారు. మంచి క్రమశిక్షణతో ప్రతిభ కనబరచి పాఠశాలకు పేరు తేవాలని సూచించారు. అనంతరం విద్యార్ధులచే ప్రదర్శించిన వేడుకలను వీక్షించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ సౌమ్య,ప్రిన్సిపాల్ సిస్టర్ ఆర్తి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పంద్రాగస్టు నాడే పీవో పండంటి బిడ్డకు తండ్రి

## ■ సర్కార్ దవాఖానాలో ఐఏఎస్ సతీమణి ప్రసవం



**భద్రాచలం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్నది ఆనాటి ప్రభుత్వ ఆసుపత్రుల దైన్యస్థితిపై ఓ సినీ గేయ రచయిత రాసిన పాత పాట అది. నేడు ఈ పాటకు పదాలు మారాయి. స్వరం కూడా మారింది. సామాన్యుల నుంచి, ఐఏఎస్ ల వరకు ప్రభుత్వ దవాఖానాకు పయనం కడుతున్న రోజులు వచ్చేసాయి. ఇది పచ్చి నిజం. ఇందుకు సజీవ సాక్ష్యం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం ఐటీడీఏ పీవో రాహుల్ సతీమణి మనీషా రాహుల్ పురుడు పోసుకుంది. కచ్చితంగా ఆగస్టు 15 రోజునే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది.పిఓ రాహుల్ తండ్రి అయ్యారు.ఈ చూడాముచ్చటైన సంఘటన తెలుసుకోవాలంటే పూర్తి కథనం చదవాల్సిందే.

భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఏజెన్సీ ప్రాంతానికే పెద్దదిక్కు.ప్రసవాల విషయంలో ఆసుపత్రికి పెద్ద రికార్డే ఉంది. ఇది మూడు రాష్ట్రాల పేదోళ్ల పెద్ద ఆసుపత్రి. ఇక్కడ ప్రతిరోజు ఓపి పెద్ద సంఖ్యలోనే ఉంటుంది. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పేదల నుంచి, పెద్దల వరకు కూడా ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారు.

**సర్కార్ దవాఖానాలో ఐఏఎస్ సతీమణి ప్రసవం**

సర్కార్ దబాఖానాలో ఐఏఎస్ సతీమణి పురుడు పోసుకున్న సంఘటన భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకుంది. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి రాహుల్ సతీమణి మనీషా రాహుల్ నిండు గర్భిణి. గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో పురిటి నొప్పులు రావడంతో ఆమెను హుటా హుటిన భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ఫ్రీ డెలివరీ అవుతుందేమోనని వేచి చూశారు. కానీ అలా జరగకపోవడంతో ఆపరేషన్ చేయడంతో శుక్రవారం ఉదయం 3.16 నిమిషాలకు పండంటి మగ బిడ్డకు ఆమె జన్మనిచ్చింది. పిఓ రాహుల్ తండ్రి అయ్యారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉండటంతో అందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఒక ఐఏఎస్ ఆఫీసర్ అయినప్పటికీ...బి.రాహుల్ ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో తన సతీమణికి ప్రసవం జరిగేలా నిర్ణయం తీసుకున్నందుకు సర్వత్ర ఆశ్చర్య పడుతున్నారు. ప్రభుత్వ దవాఖానాలపై నమ్మకం కలిగేందుకు ఇటువంటి చర్యలు ఉపక్రమిస్తాయని పలువురు చర్చించుకుంటున్నారు.

**పంద్రాగస్టు నాడే పండంటి బిడ్డకు పీఓ తండ్రి**

ఆగస్టు15 తెల్లవారుజామున, అందులోనూ శుక్రవారం, స్వాతంత్ర్య దినోత్సవం నాడే ఐటిడిఏ పిఓ పండంటి మగ బిడ్డకు తండ్రి అయ్యారు. పిఓ రాహుల్ అంటేనే ప్రతి విషయంలో ఒక స్పెషల్ ఉంటుంది. పేరు బలమో ఏమో కానీ అన్ని అంశాల్లో కూడా పిఓది ప్రత్యేక శైలి. భద్రాచలం ఐటిడిఏ పిఓగా ఏడాది పాలనను విజయవంతంగా పూర్తి చేశారు. విద్యలో తనదైన శైలిలో మార్పు చూపించారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు ఫీవో రాహుల్ సృష్టి ట్రైబల్ మ్యూజియం అద్దం పడుతోంది. వారి సతీమణి మనిషా కూడా ప్రభుత్వ ఉపాధ్యాయురాలే. వీరిది ప్రేమ వివాహం. పిఓ సతీమణి చక్కని పెయింటర్ కూడా. వీరిద్దరిది అన్యోన్య దాంపత్యం. చూడ ముచ్చటైన ఈ జంట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా నిర్ణయం తీసుకోవడం అందరి చేత ప్రసంశింప జేసింది. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.జితేష్ పాటిల్ సతీమణికి కూడా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగిన విషయం విధితమే. భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్ సతీమణి మనిషా రాహులకు ప్రసవంకు గైనిక్ డాక్టర్స్ డా. సాత్విక, డా. శంషాద్ మత్తు వైద్యురాలు డా.కౌండిన్య, చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. క్రాపా విజయ్, మిడ్ వైఫ్ విజయం శ్రీ, పుష్పలత హెడ్ సిస్టర్స్ రాజ్యలక్ష్మి, సునీత, కళ్యాణి, ఓ.టి అటెండెంట్స్ నిర్మల, సుజాత, ఖాజా, శివ ఏ డి ఎం హెచ్ ఓ డా. సైదులు, డాక్టర్ చైతన్య, భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రామకృష్ణ తదితరులు వైద్య సేవలు అందించారు. ఇదిలా ఉండగా పండంటి మగ బిడ్డకు తండ్రి అయిన ఐటీడీపీఓ రాహుల్ ఐఏఎస్ కు ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజు గారు, వివిధ యూనిట్ అధికారులు స్వీట్ తినిపించి ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు.



# ఉత్తమ ఉపాధ్యాయునిగా టి బాలరాజు

- ■ క్రమశిక్షణకు మారుపేరు బాలరాజు
- ■ విద్యార్థుల పట్ల తనదైన శైలిలో మెళుకువలు బోధించుట
- ■ విద్య ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రత పట్ల నిత్యం పర్యవేక్షణ



**అన్నపురెడ్డిపల్లి ఆగస్టు 15 నవభూమి:** మండల కేంద్రంలో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో, సామాన్య టీచర్ నుంచి అంచలంచెలుగా ఎదిగి, ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టి. క్రీడా విద్య రంగాలలో విద్యార్థులను భవిష్య ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి, బాలరాజు కృషి చెప్పలేనిదని కొనియాడవచ్చు, బాలరాజు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోవడం అటు విద్యార్థులలో ఇటు మండల కేంద్రంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బాలరాజు, విద్యార్థులు మరియు తోటి ఉపాధ్యాయులు పట్ల తనదైన శైలిలో మంచి ప్రవర్తన కలిగినటువంటి అంకిత భావంతో, మెలగటం, ఎంతో శోచనీయమని, ఎంతో క్రమశిక్షణతో విద్యార్థులను భవిష్య, ఉత్తమ విద్యావేత్తలుగా తీర్చిదిద్దటంలో బాలరాజు కృషి మరువలేనిదని, పలువురు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మువ్వన్నెల జెండా రెపరెపలాడుతున్న వేళలు స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ చేతులు మీదుగా స్వతంత్ర దినోత్సవ వేడుక రోజున బాలరాజు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా మండలంలోని రాజకీయ నాయకులు మరియు అన్ని రంగాల ప్రజలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## ఎంవిఐ వెంకట పుల్లయ్యకు ప్రశంసా పత్రం



**కొత్తగూడెం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్‌గా, అలాగే అసోసియేషన్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు టి జి ఓ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడుగా విధులు నిర్వహిస్తున్న సంగం వెంకట పుల్లయ్య , సేవలను గుర్తించి, "ఉత్తమ రవాణా శాఖ అధికారి" గా ప్రశంసా పత్రంతో సన్మానించారు. ఈ అవార్డును రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ తనకు ఈ అవార్డు రావడానికి తోడ్పాటు అందించిన జిల్లా రవాణాశాఖాధికారి వి.వెంకట రమణ కు కి ఎంపిక చేసిన కలెక్టర్ కు, ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు నా వృత్తిపట్ల మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఇకపై ఇంకా ఉత్తమ సేవలు అందించడానికి కృషి చేస్తానన్నారు. అలాగే తనతో పాటు ప్రశంసా పత్రాలు అందుకున్న వారిని అభినందించారు

## స్కూల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







**అశ్వారావుపేట టౌన్ ఆగస్టు 15 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కరస్పాండెంట్ బి నొయ్ , ప్రిన్సిపల్ టెన్సీ ఆధ్వర్యంలో కోలాహలంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గెస్ట్ గా ప్రభాకర చార్యులు పాల్గొని ప్రసంగించారు. స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థిని ,విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయుడు వసంత్ ఆధ్వర్యంలో మార్చ్ ఫాస్ట్, సాంగ్స్, వివిధ రకాల కృత్యాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# శ్రీనగర్ స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఖమ్మం, నవభూమి ఆగస్టు 15:** స్థానిక స్టెమ్‌స్పార్క్ రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్ ప్రాంగణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు కొండా కృష్ణవేణి విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారత్ మాతాకి జై అంటూ సాగిన నినాదాలతో స్టెమ్‌స్పార్క్ రెజోనెన్స్ స్కూల్ ప్రాంగణం మారు మ్రోగింది.

ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను పూలమాలలతో సత్కరించి గౌరవ వందనం చేసి వారిని స్మరించుకుంటూ తదనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ 1947 ఆగష్టు 15కు ముందు బ్రిటిష్ నిరంకుశ పాలనలో భారతావని పేదరికం, అవిద్యతో అభివృద్ధి లేకుండా అణిచివేయబడిరది. నాటి భారత స్వాతంత్ర్య సమరయోదుల అలుపెరగని పోరాటం వారి త్యాగాల వలన సిద్ధించిన స్వతంత్ర భారతదేశాన్ని ప్రపంచంలోనే ఉత్తమ దేశంగా ఎదగడానికి అందరం కృషి చేయాలంటూ 2025 స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా భారత ప్రభుత్వం 2047 నాటికి భారత్ 100 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించే సమయానికి భారత్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చెందించాలనే లక్ష్యంతో పాలన జరగాలని సంకల్పించిన 'వికసిత్ భారత్ – 2047' థీమ్‌ను విద్యార్థులకు గుర్తు చేస్తూ త్యాగం, సమగ్రత, అహింస, అంకితభావం, గౌరవం వంటి అంశాలను విద్యార్థులు అలవర్చుకొని దేశాభివృద్ధికి పాటుపడాలంటూ వ్యక్తిగత అభివృద్ధితో పాటు దేశాభివృద్ధికి తొడ్పడేలా ఎదగాలంటూ స్టెమ్‌స్పార్క్ రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులను ఫౌండేషన్ టెక్నికల్ విద్యతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చెందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ మీ తల్లిదండ్రుల కలలను మీ లక్ష్యాలను సాధించడానికి అద్భుతమైన ప్రణాళికలతో బోధన చేస్తూ మిమ్ములను ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేస్తామని చెబుతూ అందరికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. పాఠశాల డైరక్టర్ శ్రీమతి కొండా కృష్ణవేణి మాట్లాడుతూ, స్వతంత్ర భారతంలో ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా, మేధావులుగా రెజొనెన్స్ స్కూల్, శ్రీనగర్ తీర్చిదిద్దుతున్నందుకు గర్వంగా ఉందని తెలియజేస్తూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ అందరికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా విద్యార్థులు జాతీయ నాయకుల వేషాధారణలో విచ్చేసి నాటి ఉద్యమ స్ఫూర్తిని రగిలించి ఎంతో బావోద్వేగాన్ని కలిగించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ ప్రాంగాణం విద్యార్థుల హర్షధ్వానాలతో మారు మ్రోగింది. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించి వారిని మరింత ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేసారు.

# నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా జరుపుకుందాం

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- గణపతి, దేవి శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**కొత్తగూడెం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం–గణేష్ టెంపుల్ ఆధ్వర్యంలో త్వరలో ప్రారంభం కానున్నశ్రీ గణపతి నవరాత్రి మహొత్సవాలు అదేవిదంగా శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవస్థానం–పెద్దమ్మగుడి ఆధ్వర్యంలో జరగనున్న శ్రీ దేవి శరన్నవరాతి మహొత్సవాలను వైభవంగా జరుపుకుందామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం దేవస్థానాలు



ప్రచురించిన ప్రచార వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆహ్వాన పత్రిలను ఈవోలు ఎమ్మెల్యే కు అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఉత్సవాలు రెంట్టింపు ఉత్సాహంతో జరుపుకునేందుకు అన్నివిధాలా సహకరిస్తానని, దేవాదాయ–ధర్మాదాయ శాఖా అధికారులు, పాలకవర్గం, అర్చకులు సమిష్టి నిర్ణయాలతో ఉత్సవాలను విజయవంతం చేయాలని, ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉత్సవాలకు పొలిసు, గ్రామపంచాయతి, మున్సిపల్ కార్పొరేషన్ శాఖలు సంపూర్ణ సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఈవో రజని, పెద్దమ్మగుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, ఆలయాల అర్చకులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## పోటీ పరీక్ష విజేతలకు బహుమతి ప్రధానం చేసిన ఎస్సై రమేష్ కుమార్

**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు15:** ఎర్రు పాలెం మండలనవతరంగ్రూప్ ఆధ్వర్యం లో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలిచిన వారికి శుక్రవారం ఎస్సై రమేష్ కుమార్ నవతరం గ్రూప్ సభ్యులద్వారా మీనవోలుభాస్కర స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేశారు.మొదటి బహుమతి విజేత జి ఆదిత్య భాస్కర స్కూల్,రెండవ బహు మతి టి లక్ష్మి కళ్యాణి ఎస్ జె కే ఆర్ ఎం కాలేజ్,మూడో బహుమతి విజేత భువ నేశ్వర్ రెడ్డి భాస్కర మీనవోలు స్కూల్ విద్యార్థులకు అందించారు.ఈ కార్య క్రమంలో నవతరం గౌరవ అధ్యక్షులు దోమందుల సామెలు, అధ్యక్షులు కోటా లోకేష్ ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు,ట్రెజ రర్ సగ్గుర్తిముత్యాలరావు, భాస్కర స్కూల్ ఉపాధ్యాయులు కరస్పాండెంట్ బి సూర్య నారాయణ, వెంకటేశ్వరరావు ,ప్రిన్సిపాల్ శ్రీదేవి, కాటయ్య, వాసు, జానకి రామిరెడ్డి, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు



# స్వాతంత్ర్య స్ఫూర్తితో పోలీసుల వేడుక, ప్రజలతో కలిసి జాతీయ గీతం



**అశ్వరావుపేట ఆగస్టు 15 నవభూమి :** అశ్వరావుపేట పోలీస్ స్టేషన్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జాతీయతా ఉత్సాహంతో జరిగాయి. కార్యక్రమంలో అశ్వరావుపేట సీఐ పి నాగరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, దేశ సేవలో పోలీసుల కర్తవ్యాన్ని గుర్తుచేశారు. అనంతరం సిబ్బంది, స్థానికులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి దేశ భక్తిని మరింత బలపరిచారు. ఈ వేడుకలో ఎస్హెచ్ఓ యయాతి రాజు, ఎస్సై అఖిల, పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. అందరూ స్వాతంత్ర్య స్ఫూర్తిని నిలబెట్టుకోవాలని, ప్రజా భద్రతలో నిరంతరం కృషి చేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు.

# ఆయేషా నిశ్వాన్ మదర్సాలో, ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు





**కొత్తగూడెం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం బూడిది గడ్డ ఆయేషా నిశ్వాన్ మదర్సాలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆయేషా నిస్వాన్ మౌలానా ఇనాయతుల్లా ,సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా,రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి,మౌలానా సమద్,రియాజ్,మాజీ కౌన్సిలర్లు జయంతి మసూద్,మసూద్,విజయ్, మహిళలు, పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ ఉషకు ప్రభుత్వ ప్రశంసా పత్రం



**కొత్తగూడెం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కొత్తగూడెం పరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా అంగన్వాడీ టీచర్ యన్. ఉషదేవి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రశంస పత్రం అందుకున్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో 2007 నుండి అంగన్వాడీ టీచర్గా సేవలందిస్తున్న ఉష, ప్రస్తుతం ఆశ్వారావుపేట గెస్ట్ హౌస్ అంగన్వాడీ సెంటర్లో విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆమెకు అభినందనలు తెలిపారు.

# అసమానతలు లేని భారతావని ఆవిష్కృతం కావాలి

- దశాబ్దాలు గడుస్తున్నా పేదల దరిచేరని స్వతంత్ర ఫలాలు
- ఆర్థిక వ్యత్యాసాలు, మతోన్మాదం దేశ పురోగమనానికి విఘాతం
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కూనంనేని




**కొత్తగూడెం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** దేశంలో ఆర్థిక అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయని, ఈ పరిస్థితు అధిగమించి అసమానతలు లేని భారతావని ఆవిష్కృతం కావాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని సిపిఐ కార్యాలయాలు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, సెయింట్ మేరీస్ పాఠశాల, విద్యానగర్ బైపాస్ రోడ్డు, గ్రామపంచాయతి కార్యాలయం, భవన నిర్మాణ కార్మికుల అడ్డాలు, ఆటో స్టాండులు, హమాలి కార్మికుల అడ్డాలు, చిరువ్యాపారులు కేంద్రాల్లో జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ పరిపాలకుల నుంచి దేశానికి విముక్తి లభించి ఎనిమిది దశాబ్దాలకు చేరువవుతున్నప్పటికీ స్వతంత్ర ఫలాలు పేదల దరిచేరలేదన్నారు. దేశం అభివృద్ధిచెందుతున్న పరిస్థితులు ఉన్నప్పటికీ ఆ అభివృద్ధి ఫలాలు ప్రజలవైపు విస్తరించడం లేదని, తొంబై శాతం దేశ సంపద పదిమంది బకాసురుల చేతిలో మగ్గుతుండగా కేవలం పది శాతం సంపద 90శాతం ఉన్న ప్రజల చేతిలో ఉందని అన్నారు. మతం పేరుతో, కులంపేరుతో సమాజాన్ని విభజిస్తూ కేంద్రం పబ్బం గడుపుకుంటోందని, కేంద్రం కుయుక్తులను తిప్పికొట్టి దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, గెడ్డాడు నగేష్, కె రత్నకుమారి, యాంద్ర మహేష్, మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, షాహీన్ తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ కమిషనర్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అడిషనల్ డీసీపీ







**ఖమ్మం క్రైం, నవభూమి, ఆగస్టు 15:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కారించుకుని పోలీస్ శాఖఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ కార్యాలయ ఆవరణలో అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్ ప్రసాద్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్, హెూంగార్డు, మినిస్ట్రీయల్ స్టాఫ్ సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోదుల త్యాగం దాగి ఉన్నదన్నారు. మన వంతు భాద్యతగా దేశం కొసం పాటుపడాలన్నారు. సిబ్బంది తమ విధులను భాద్యతాయుతంగా నిర్వహించి జిల్లా పోలీస్ వ్యవస్థకు పేరు ప్రతిష్ట తీసుకురావడానికి కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. – సిటీ ఆర్మడ్ రిజర్వు హెడ్ క్వార్టర్స్, శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్లో.. సిటీ ఆర్మడ్ రిజర్వు హెడ్ క్వార్టర్స్, శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ లో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు

# అందరి త్యాగాల ఫలితం నేటి మన స్వాతంత్ర్యం

- డాక్టర్ నయీమ్ ఖురేషి





**కొత్తగూడెం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** ముస్లిం మైనార్టీ నాయకులు ఉర్దూఘర్ చైర్మన్ డాక్టర్ నయీమ్ ఖురేషి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.దేశ స్వాతంత్ర సంగ్రామంలో ముస్లింల పాత్ర వారి త్యాగాలు వెలకట్టలేనివని,అన్ని మతాలు కులాల భేద భావం లేకుండా స్వాతంత్ర పోరాటం కోసం సమాజంలో అన్ని వర్గాలు పోరాడి ఈ స్వాతంత్రాన్ని సాధించుకున్నాయని,అందరూ అన్నదమ్ముల కలిసిమెలిసి జీవించాలని ఖురేషి పిలుపునిచ్చారు. పలుచోట్ల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రైవేట్ ఎలక్ట్రిషన్, టెక్నీషియన్స్ ట్రేడ్ యూనియన్ రేట్ల పట్టికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ జుబేర్ సాబ్, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ కార్యదర్శి గౌస్, టౌన్ సెక్రెటరీ ఫయాజ్, అంజుమన్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి,ఎలక్ట్రిషన్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు ఎం.డి షరీఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్, సహాయ కార్యదర్శి రఘురాం, కొత్తగూడెం అధ్యక్షులు సమద్, బాలకృష్ణ, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

## డిపిఆర్ఓ కార్యాలయంలో ముగ్గురికి ఉత్తమ సేవా పతకాలు







**కొత్తగూడెం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిపిఆర్ఓ కార్యాలయ ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారు. శుక్రవారం ప్రగతి మైదానంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కలెక్టర్ జీతేష్ వి పాటిల్,ఎస్పీ రోహిత్ రాజ్,చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ప్రశంసా పత్రాలను అందుకున్న సమాచారా శాఖ ఉద్యోగులు డి రాము, ప్రతాప్, రాజేష్ లను ఇంచార్జీ డిపిఆర్ఓ అజ్గర్ హుసేన్ ఇతర అధికారులు ప్రశంశించారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఏన్కూరు, నవభూమి, ఆగస్టు 15 :** మండల వ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఏనుకూరులో ఘనంగా జరిగాయి. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శేషగిరిరావు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రఫీ సొసైటీ కార్యాలయంలో చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు వ్యవసాయ కార్యాలయంలో ఏవో నరసింహారావు మార్కెట్ కమిటీ కార్యాలయంలో సెక్రటరీ బజార్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రాములు మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ మన్మోహన్ రెడ్డి జెండా ఆవిష్కరణలు చేశారు. వీరితోపాటు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఆయా ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరణలు చేసి విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు అధికారులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు పాల్గొన్నారు.





# కీలక ఖనిజాల రంగంలోకి సింగరేణి

- ❑ కార్మికుల సంక్షేమానికి పెద్దపీట
- ❑ క్రమశిక్షణతో పని చేస్తూ లక్ష్యాలను సాధించాలి
- ❑ సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం
- ❑ ఘనంగా సింగరేణి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు










**కొత్తగూడెం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ప్రకాశం స్టేడియం సింగరేణి ఆధ్వర్యం లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి సిఎండి బలరాం, ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఎస్, పిసి సిబ్బంది స్కాట్స్ కలర్ పార్టీ ఆయనను వేదిక వద్దకు తీసుకొని రాగా,జాతీయ పతాకాన్ని చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం ఎగురవేశారు. అంతకు ముందు సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, ప్రాజెక్ట్ ప్లానింగ్ కార్యాలయంలో డైరక్టర్ (పి-పి) కె.వేంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం మాట్లాడుతూ సింగరేణి, అధికారులు, కార్మికులు, అందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మన దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వీరులకు, త్యాగ ధనులకు ఈ సందర్భంగా మనందరి తరఫున ఘన నివాళులు అర్పిస్తున్నాను.

136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ దేశ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తుంది,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది.రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గును అందించడమే కాక మరో నాలుగు రాష్ట్రాల విద్యుత్ అవసరాలు తీర్చడం కోసం తగినంత బొగ్గును సరఫరా చేయటం జరుగుతుంది.అలాగే 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు,మరో 245.5 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ను కూడా అందించడం జరుగుతుంది. సింగరేణి సంస్థను మరింత పటిష్టపరచడం కోసం,దేశాన్ని స్వయం సమృద్ధి దిశగా నడిపించడం కోసం మన కంపెనీ తన వంతుగా బొగ్గు ఉత్పత్తిని అనతి కాలంలోనే 100 మిలియన్ టన్నులకు పెంచాలని,థర్మల్ విద్యుత్ ను 3,000 మెగావాట్లకు, సోలార్ విద్యుత్ ను 5,000 మెగావాట్లకు పెంచాలని ప్రణాళికలు రూపొందించడం జరిగింది,ఇంతే కాకుండా నేటి ఆధునిక కాలంలో అత్యంత అవసరమై ఉన్న కీలక ఖనిజాల రంగంలోకి కూడా సింగరేణి సంస్థ ప్రవేశించాలని నిర్ణయించింది.త్వరలోనే పలు రకాల కీలక ఖనిజాల అన్వేషణలోనూ, ఉత్పత్తిలోనూ స్వయంగా కానీ, జాయింట్ వెంచర్ కంపెనీల ద్వారా గానీ ప్రవేశించనున్నదని తెలియజేస్తున్నాను. ఈ విధంగా సింగరేణి సంస్థ రాష్ట్ర దేశ అభివృద్ధికి పునరంకితమై పని చేస్తుందని ఈ శుభ సందర్భంగా ప్రకటిస్తున్నాను.అలాగే మరో ప్రమాదకర పరిస్థితి ఏమిటంటే మన దగ్గర నుంచి సుమారు 90% బొగ్గును తీసుకుంటున్న థర్మల్ విద్యుత్ కేంద్రాల వాళ్ళు కూడా సింగరేణి సంస్థ బొగ్గు ధర ఎక్కువగా ఉంటుంది కాబట్టి తక్కువ ధరకు లభించే చోట బొగ్గు తీసుకోవడానికి అనుమతించాలి అని ప్రభుత్వాలను కోరుతున్నారు. మనతో ఉన్న ఇంధన సరఫరా ఒప్పందాలను కూడా సడలించాలని ప్రభుత్వాలకు లేఖలు రాస్తున్నారు. ప్రభుత్వాలు అనుమతిస్తే ఇక సింగరేణి మనుగడ ప్రశ్నార్థకం అన్నట్లే. ఇది ప్రస్తుతం మన ముందున్న సవాల్..!మన బొగ్గు ధర తగ్గాలంటే మన

ఉత్పత్తి ఖర్చు తగ్గించుకోవాలి. ఉత్పత్తి ఖర్చు తగ్గించాలంటే మన యంత్రాలు, మనం షిఫ్ట్ లో ఉన్న ఎనిమిది గంటల సమయాన్ని సంపూర్ణంగా వినియోగించాలి. అప్పు మన ఉత్పత్తి పెరుగుతుంది, ఉత్పాదకత పెరుగుతుంది అప్పుడు బొగ్గు అమ్మకం ధర తక్కువ చేసినప్పటికీ నష్టం ఉండదు.మన వినియోగదారులు మనతోనే ఉండాలి అంటే ప్రస్తుతం మనం కనీసం టన్నుకు వెయ్యి రూపాయలైనా బొగ్గు ధరను తగ్గించాల్సిన గత్యంతరం లేని పరిస్థితులు మన ముందుకు వచ్చాయి. ఈ సవాళ్ళను స్వీకరించి, బొగ్గు ధరను తగ్గించుకుంటేనే తప్ప మనకు భవిష్యత్తు లేదు...సంస్థ ఉంటేనే మనం ఉంటాం, సంస్థ నిలబడాలంటే వినియోగదారులు మనతో ఉండాలి, వినియోగదారులు మనతో ఉండాలంటే బొగ్గు ధర తగ్గాలి, బొగ్గు ధర తగ్గించాలంటే మనం బాగా పనిచేయాలి. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ దృష్టిలో పెట్టుకొని కృషి చేస్తారని ఆశిస్తున్నాను.సంస్థలో ఇప్పుడు 25,000 మంది వరకు యువ కార్మికులు ఉన్నారు. యువ కార్మికులు తలుచుకుంటే సాధ్యం కానిది ఏమీ లేదు.సీనియర్ కార్మికుల నుంచి పని మెలకువలు తెలుసుకుంటూ,వారితో కలిసిమెలిసి రక్షణతో పనిచేస్తూ లక్ష్యాలు సాధించాలని కోరారు. సింగరేణి సంస్థను పది కాలాల పాటు నిలపాలనే ఉద్దేశంతోనే వివిధ రకాల వ్యాపార విస్తరణ చర్యలు కూడా చేపట్టడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొత్త గనులను సాధించుకోవడం జరిగింది. ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ ను ఈ మధ్యనే ప్రారంభించాము, కొత్తగూడెంలో వీకే ఓపెన్ కాస్ట్ గనిని, ఇల్లందులోని రొంపేడు ఓపెన్ కాస్ట్ గనిని, రామగుండంలో రామగుండం కోల్ మైన్, బెల్లంపల్లిలోని గోలేటి ఓపెన్ కాస్ట్ గనులను త్వరలోనే ప్రారంభించబోతున్నాం. వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ను మేడిపల్లి ఓపెన్ కాస్ట్ పాత సంపుపై ఏర్పాటు చేయబోతున్నాం. అలాగే గ్రీన్ హైడ్రోజన్,కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ ప్లాంట్ వంటివి చేపట్టబోతున్నాం అని అన్నారు.కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఇప్పటికే కోటి 25 లక్షల ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయడం జరిగింది, కొత్త క్వార్టర్ల నిర్మాణం చేపట్టడం జరిగింది, కార్మికుల బిడ్డలకు కూడా సివిల్స్ లో లో ప్రిలిమ్స్ క్వాలిఫై అయినట్లయితే లక్ష రూపాయల ప్రోత్సాహక నగదు బహూకరించడం జరుగుతుంది, పలుచోట్ల కొత్తగా ఫంక్షన్ హాల్స్ నిర్మాణం చేపట్టి వాటిని ప్రారంభిచుకున్నామని తెలిపారు. సంక్షేమం విషయంలో సింగరేణి సంస్థ ఎప్పుడూ నంబర్ వన్ గా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే సమయంలో క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని స్పష్టం చేస్తున్నాను. హెడ్ ఆఫీస్ లో కూడా ఇటీవలనే ఫేస్ ఐడెంటిఫికేషన్ ద్వారా అటెండెన్స్ అనే పద్ధతిని ప్రవేశ పెట్టడం జరిగింది ఇదే పద్ధతి ఇతర గనులలో కూడా ప్రవేశపెట్టడం జరుగుతుంది అని తెలిపారు. ఉద్యోగుల్లో క్రమశిక్షణ పెంపొందించడం ద్వారా మంచి ఉత్పాదకత సాధించాలన్నదే ప్రధాన లక్ష్యం. కాబట్టి కార్మికులు, అధికారులు అందరూ ఉత్పాదకత పెంపుదలకు, పని గంటలు సద్వినియోగానికి సహకరించాలని ప్రతి ఒక్కరూ ఇది నా సంస్థ అనే భావనతో పనిచేయాలని కోరారు. అనంతరం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సందర్భంగా సింగరేణి లోని 11 ఏరియాల నుండి ఎంపిక చేసిన 13 మంది ఉత్తమ ఉద్యోగులయిన సన్మానించారు. అనంతరం వివిధ కళాశాల, పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,డైరక్టర్ (ఈఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పిపి) కె.వేంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మి పతి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# 23వ డివిజన్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ మక్బుల్



**ఖమ్మం, నవభూమి ఆగస్టు 15:** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ఖమ్మం నగరం 23వ డివిజన్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బూల్ జాతీయ జెండాను ఎగురవేసి భారతదేశ విశిష్టతను సాటి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి బ్రిటిష్ కబంధ హస్తాల నుండి స్వాతంత్ర్యం సిద్ధించి 79 సంవత్సరాలు అయిందని పేర్కొన్నారు. అనేకమంది ప్రాణ త్యాగాలతో లభించిన స్వాతంత్ర్య భారత దేశ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలలో భారత్ అగ్రగామిగా నిలవాలంటే నేటి యువత పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కె లాలా, లియాకత్ అలీ, కరీముల్లా, జమాల్, ఎస్ కే సలీం, జబ్బార్, ఖయ్యూం, మునాఫ్, ముజ్జు బాయ్, అజిత్, రాధాకృష్ణ, ఝాన్సీ, జ్యోతి, విమల తదితరులు పాల్గొన్నారు.

# ఆనారోగ్యంతో గార్ల ఏఎస్ఐ నూరుద్దీన్ మృతి



**గార్ల, నవభూమి, ఆగస్టు 15:** గార్ల పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న షేక్ నూరుద్దీన్ (57) ఆనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. గత కొంత కాలంగా జీర్ణాశయ వ్యాధితో బాధపడుతున్న నూరుద్దీన్ హైదరాబాద్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. నూరుద్దీన్ ఆకాల మరణం పట్ల గార్ల –బయ్యారం సిఐ రవి కుమార్, గార్ల ఎస్ఐ షేక్ రియాజ్ పాష, పోలీస్ సంక్షేమ శాఖ, పోలీస్ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

# ఆరో బెటాలియన్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కొత్తగూడెం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ ఆరో బెటాలియన్ నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం కమాండెంట్ డి .శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ భారతదేశ బ్రిటిష్ రాచరిక, బానిసత్వ పరిపాలకు ఎదురొడ్డి నిలబడి , నిర్మూలించిన ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితమే ఈరోజు మనం జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవం అన్నారు. అలాగే విధులలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి అదనపు కమాండెంట్ బి.వెంకటేశ్వర రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ లు డి.శ్రీనివాసరావు, హెచ్ అబ్దుల్ రషీద్, ఆర్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, బెటాలి పోలీస్ సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గార్లలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గార్ల, నవభూమి, ఆగస్టు 15:** భారత 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం గార్లలో ఘనంగా జరిగాయి. ఆయా ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు, పలు రాజకీయ పార్టీల కార్యాలయాల్లో ఆ సంస్థ ఉన్నతాధికారులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. కాగా కొన్ని ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు గార్ల పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. గార్ల సొసైటీ కార్యాలయం లో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి దేశీ రాం, మండల రెవెన్యూ కార్యాలయం లో తహశీల్దార్ శారద, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రియాజ్ పాష, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ కె. రామారావు, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏఈ మహేందర్ బాబు, గార్ల మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కిషన్ నాయక్, గార్ల జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలల్లో హెడ్మాస్టర్లు శీలం శెట్టి వెంకటేశ్వర్లు, ఎం. సుందర్ కుమార్, గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో వైద్యుడు హనుమంతరావు, గార్ల డిగ్రీ కళాశాలలో డి.రాజు,గార్ల నెహ్రూ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్, తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వై. కృష్ణ రెడ్డి, తదితరులు పతాకావిష్కరణ నిర్వహించారు. కాగా గార్ల విశ్వశాంతి విద్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ, సాంస్కృతిక వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యాలయం ప్రిన్సిపాల్ పసుపులేటి రమేష్ పతాకావిష్కరణ



చెయ్యగా మండలం పరిధిలోని పోచారం గ్రామానికి చెందిన చాగంటి రాకేష్ గత మార్చి నెలలో జరిగిన పదవ తరగతి లో మండల ప్రథమ శ్రేణిలో నిలిచిన విద్యార్థులకు వితరణ చేసిన నగదు ను విద్యాలయం యాజమానులు వడ్లమూడి దుర్గాప్రసాద్,భీరవెల్లి సంజీవరెడ్డి లు వారికి అందించారు

# కామేపల్లిలో కన్నుల పండుగగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### ■ వాడవాడల్లో త్రివర్ణ పతాకాల ఆవిష్కరణ

**కామేపల్లి, నవభూమి,ఆగస్టు 15 :** కామేపల్లి లో 79వ, స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవా రం కన్నుల పండుగగా నిర్వహించారు.వేడుకల విశిష్టతను వివరించి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థ లకు,ఎస్ఎస్సి లో ప్రతిభ కనపర్చిన విద్యార్థ లకు బహుమతులను ప్రధానం చేశారు.తాసి ల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ ,ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో, గ్రామపంచాయతీ కార్యాల యంలో ఏ వో బి.తారా దేవి,పోలీస్ స్టేషన్లో ఎస్సై బి.సాయికుమార్,గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఎస్.లలిత కుమారి,పీహెచ్సీలో డాక్టర్ శిరీష,పశు వైద్యశాలలో డాక్టర్ జి.నాగులు, కామేపల్లి హరిజనవాడ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ జాతీ య పతాకాలను ఆవిష్కరించారు.అదే విధంగా

హైస్కూల్లో హెచ్ఎం శైల,కళాశాలలో ప్రిన్సిపాల్ విద్యాసాగర్,సొసైటీ కార్యాలయంలో చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, కామేపల్లి బస్టాండ్ సెంటర్లో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు,గోపాలపురం,ఆర్కే పురం, శ్రీరామ్ నగర్,హరిచంద్రపురం, కామేపల్లి పాఠశాలలో హెచ్ఎంలు లక్ష్మయ్య, ఎం.రత్న కిరణ్, ఇందిరా,ధారావత్ మల్సూర్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ.రవీందర్, ఎంపీఓ పి.ప్రభాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు,రాజకీయ పక్షాల నాయకులు అంతోటి అచ్చయ్య,జల్లి రాములు, రాయల లక్ష్మయ్య, మంచాల వెంకన్న,గండమాల చం



ద్రావు,అజ్మీర కుమార్, కాంట్రాక్టర్ రామల్ల రామ్మూర్తి, అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్,కొర్ర రాములు, భూక్య సీతారాములు, అజ్మీర శివ, పంచాయతీ కార్యదర్శి ఎం డి ఫ జల్ తదితరులు పాల్గొన్నారు.ఆర్కే పురం పంచాయతీ కార్యాలయంలో స్థలదాత,ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు దీవెల వెంకయ్య పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు జరుపల రామారావు, భూక్య శ్రీను నాయక్,పోలూరి రామచంద్రయ్య, కొమ్మినేని భద్రయ్య,దీవెల నరసింహారావు సమరయో ధుడు దీవెల వెంకయ్యను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.కామేపల్లి లైబ్రేరియన్ ఎస్.లలిత కుమారి నిరుపేదకు దుస్తులను పంపిణీ చేశారు.

# వృద్ధురాలి ప్రాణాలు కాపాడి,మానవత్వం చాటుకున్న ఎస్సై

**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు 15 :** మండల పరిధిలోని మీనవోలు గ్రామ సమీపంలోని కట్టలేరుబ్రిడ్జి వద్ద శుక్రవారం వృద్ధురాలుఅనుమానాస్పదంగా కనిపించ డంతో ఎస్సై రమేష్ బాబు ఆమెను వివ రాలు అడిగారు.వృద్ధురాలు మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన నాయుడు వెంకాయమ్మ తన కుటుంబ సమస్యలతో ఆత్మహత్య చేసు కోవడానికి ఇక్కడికి వచ్చినట్లు ఎస్సైకి తెలిపారు.వెంటనే ఎస్సై వెంకాయమ్మ కుమారుడని,కుటుంబసభ్యులను అక్కడ కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వెంకాయమ్మ ను సిబ్బందితో కలిసి వారికి అప్పగించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై సమయస్ఫూర్తిని పలువురు అభినందించారు.



# అశ్వారావుపేట హైస్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అశ్వారావుపేట టౌన్ ఆగస్టు 15 నవభూమి:** ప్రతి విద్యార్థి దేశభక్తిని అలవర్చుకోవాలని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత అన్నారు. పాఠశాలలో 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థి దశలోనే దేశభక్తిని అలవర్చుకోవాలని సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని అమరుల త్యాగాలను మరువకుండా స్వాతంత్ర్య ఫలాలు సిద్ధించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ సహకారంతో బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నరేంద్ర, క్లబ్ సభ్యులు మోహనరావు, సురేష్, ప్రకాశరావు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# నూతన ఆవిష్కరణలకై ప్రయత్నించాలి

■ సాహితీవేత్త సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు



అశ్వారావుపేట టౌన్ ఆగస్టు 15 నవభూమి:అందరికీ స్వాతంత్ర్యఫలాలు అందాలంటే నూతన ఆవిష్కరణలు జరగాలని ప్రముఖసాహితీవేత్త, అశ్వారావుపేట సి.ఆర్.పి సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు అన్నారు. స్థానిక గుడ్ న్యూస్ హైస్కూల్ లో జరిగిన 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో వీరులు ప్రాణ త్యాగం చేశారని వారి ఆశయాలు ఫలించి ప్రతి ఒక్కరికి స్వాతంత్ర్యఫలాలు అందేలా చూడాల్సిన బాధ్యత నేటి తరం పై ఉందని విద్యార్థి దశలోనే బాధ్యతగా మెలిగి సామాజిక భావనను అలవర్చుకొని దేశ భవిష్యత్తుకోసం నూతన ఆవిష్కరణలు జరపాలని, ఇంటింటా ఇన్నోవేషన్, ఇన్ స్పైయిర్ వంటి పథకాలను వినియోగించుకోవాలని సరికొత్త ఆలోచనలు చేయాలని కృత్రిమ మేధకు బానిసకాకుండా మంచికోసమే వినియోగించాలని అన్నారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ బినయ్, ఫాదర్ నాని టోని పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులతో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తిని పెంపొందించేలా ఆహూతులను అలరించాయి.

## డిగ్రీ కళాశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె





దమ్మపేట ఆగస్టు 15 నవభూమి: దమ్మపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాలను అంకంపాలెం గ్రామానికి తరలించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్యఅతిథిగా హాజరై నూతన కళాశాలను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అక్కడే నిర్వహించిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి,మండల అధ్యక్షులు కాకా రమేష్ నాయకులు పాల్గొన్నారు

## బోడును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

### ఇల్లందు ఎమ్మెల్యే కోరంకు వినతి పత్రం అందజేత



టేకులపల్లి ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి : టేకులపల్లి మండలం బోడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనకు వచ్చిన ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్యకు, బోర్డును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం బోడు యూత్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోడు యూత్ కల్తి చంద్రశేఖర్, మాదె చంద్రశేఖర్, మేకల సతీష్, ఎట్టి ప్రశాంత్ నల్లభోతుల సతీష్ మాట్లాడుతూ, అభివృద్ధికి నోచుకోని బోడు గ్రామ ప్రజలు, పరిసర ప్రాంత ప్రజలు పరిపాలన సౌలభ్యం కోసం తహసిల్దార్ కార్యాలయం, వ్యవసాయ శాఖ, ఆరోగ్యం కోసం ప్రభుత్వ హాస్పటల్, అందుబాటులో ఉండే అవకాశం కేవలం బోడును మండలంగా ప్రకటిస్తేనే తప్ప మరో విధంగాను సాధ్యపడదు. బోడు పరిసర ప్రాంతాలు పూర్తిగా ఆదివాసి గిరిజన నివసించే ప్రాంతాలు, వీటిని మండలాలుగా ప్రకటిస్తే ప్రజాభివృద్ధికి ఉపయోగపరంగా ఉంటుంది. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ బోడును మండలం గా ఏర్పాటు చేయకపోవడం సరైనది కాదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బోడు కేంద్రంగా చుట్టుపక్కల ఉన్న 12 గ్రామపంచాయతీల ప్రజల అభిప్రాయం మేరకు బోడును మండలంగా ఏర్పాటు చేయాలని వారు కోరారు.

## జాతీయ జెండా ఎగరవేసిన జెడ్ఎస్ విజయకుమార్

తిరుమలాయపాలెం నవభూమి ఆగస్టు 15 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఖమ్మం నగరంలోని హాస్పటల్లో హెల్త్ సూపర్వైజర్ జడ్జెస్ విజయకుమార్ వివరణ పథకాన్ని ఎగురవేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని వారి పోరాట ఫలితంగా భారతదేశానికి స్వేచ్ఛ స్వాతంత్రం వచ్చిందని గుర్తు చేశారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు



## రామవరం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో జెండా ఆవిష్కరించిన

# కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్



రుద్రంపూర్ ఆగస్టు 15 నవభూమి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు 79వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ యొక్క కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ హాజరై జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహనీయులు త్యాగ ఫలితంగా ఈరోజు మనం స్వాతంత్రం సాధించుకోవడం జరిగిందని, భారతదేశమంతటా ఒక గొప్ప పండగలాగా కుల మతాలకు పార్టీలకతీతంగా ఈ స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయులను గుర్తించుకొని ఈ యొక్క జెండా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అందరు కూడా ఆ మహనీయులు చూపిన మార్గంలోనే సత్ప్రవర్తనతో న్యాయమైన మార్గంలో జీవితంలో ముందుకు పోవాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ సందర్భంగా రామవరం కాంగ్రెస్ కమిటీ వారు నూతనంగా కొత్తగూడెం ఏరియా వెంకటేష్ గని ప్రాజెక్ట్ సెక్రటరీగా ఎన్నికైన జెట్టి మోహన్ కు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు హర్సింగ్ జానీ పాషా హుస్సేన్ భాయ్ బాబురావుమల్లారపు కొమరయ్య, నారాయణ పురుషోత్తం పేంటి రెడ్డి శ్రీనివాస్ లాల్ మొహమ్మద్ నాగేశ్వరరావు నజీర్ రాజ్, గౌస్, కుమార్, రాజేశ్వర్ రావు, సకినాల సమ్మయ్య, పోషం శ్రీనివాస్ బబ్బులు, పవన్, ఈశ్వర్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు

# మైన్స్‌లలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





రుద్రంపూర్ ఆగస్టు 15 నవభూమి: కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, ఓపెన్ కాస్ట్ లలో మరియు డిపార్ట్మెంట్స్ ల యందు, అలాగే ఆనందగని, రుద్రంపూర్, గౌతమ్ పూర్, రామవరం, కాలనీలలో ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఐఎన్టియుసి నాయకులు పాల్గొని, జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. సత్తుపల్లి జే.వి ఆర్, ఓ.సి.పి, కిష్టారం ఓ.సి.పి, సి.హెచ్. పి,లలో ఫిట్ కార్యదర్శిల ఆధ్వర్యం లో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జీఎం ఆఫీస్ నందు జాతీయ జెండా ఆవిష్కరనలో పాల్గొని, అనంతరం జయశంకర్ గ్రౌండ్లో జరిగే ఉత్తమ ఉద్యోగుల సన్మానం, స్కూల్ పిల్లల సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్కే గౌస్, బ్రాంచ్ మరియు సెంట్రల్ కమిటీ నెంబర్స్, సకినాల సమ్మయ్య,, ఎం.కొమర య్య, పోశం శ్రీనివాస్, తీగల క్రాంతి కుమార్, ఫిట్ కార్యదర్శిలు గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష,కె.నటరా జ్, సిహెచ్.సాగర్, డి. శంకర్ బాబు, ఈ. మోహన్ రెడ్డి, గాజి బాలాజీ, ఎం రామారావు, పి. నాగేశ్వరరావు, ఐఎన్టీయూసీ నాయకులు ఈశ్వర్,నరసింహారావు, వెంకట్రావు, ఎస్కె రియాజ్, టిఆర్ఎస్ రాజు, రాజయ్య, సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు, చిన్ని, వెంకటేశ్వర్లు,భరత్ , అచ్చనాగరాజు,మల్లికార్జున్ ,చరణ్, కొలిపాక సత్యనారాయణ, అబ్బులు, సుబ్బారెడ్డి, డాక్టర్ కరుణాకర్, కాంపల్లి శ్రీనివాస్ చందులా ల్, హరియా,జానీ పాష, కొమరయ్య, మోహ న్, శంకర్, రవీందర్, ఈశ్వర్ , హైదర్ , రాంసింగ్, రెడ్డి, నర్సింహారావు నాయకులు, కార్యకర్తలు, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు. ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు .నాయకులు, సెంట్రల్ కమిటీ నాయకులు, బ్రాంచ్ కమిటీ నాయకులు, ఫిట్ సెక్రటరీలు, అన్ని కమిటీ నాయకులు కార్యకర్తలు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేశారు

## మంత్రి నుంచి ఉత్తమ తహసిల్దారుగా అవార్డు అందుకున్న వీరభద్రం



**టేకులపల్లి ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి :** జిల్లాస్థాయిలో ఉత్తమ తహసిల్దారుగా టేకులపల్లికి చెందిన తహసిల్దార్ లంకపల్లి వీరభద్రం ఎంపికయ్యారు. ఈ మేరకు అవార్డును స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుల సమక్షంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా అందుకున్నారు. గత నెల ఒకటో తేదీన తాసిల్దారుగా విధుల్లో చేరిన వీరభద్రం, అతి తక్కువ కాలంలోనే భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ వేగవంతం చేయడంతో పాటు రెవెన్యూ సమస్యల పరిష్కారంలో విశేష కృషి చూపడం, రేషన్ కార్డుల ప్రక్రియ మరింత వేగంగా చేయడం అదేవిధంగా ఇతరత్రా పనులను కూడా ఆలస్యం లేకుండా చేసినందుకు గాను వీరభద్రం జిల్లాలో ఉత్తమ తహసిల్దారుగా ఎంపిక అయ్యారు. ఇందుకుగాను ఆయనకు ఈ అవార్డు దక్కింది. అదేవిధంగా ఇదే తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా పనిచేస్తున్న సౌజన్య, కార్యాలయ ఉద్యోగి రాంబాబులు ఉత్తమ అధికారులుగా ఎంపిక కావడంతో వారు ఇదే రోజున స్వాతంత్ర వేడుకల్లో కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతులమీదుగా అవార్డులను స్వీకరించారు.

## ఇల్లెందు ఈఎన్‌టి డాక్టర్ రవి తేజస్వికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అవార్డు



**కొత్తగూడెం ఆగస్టు 15 నవభూమి జిల్లా బ్యూరో:** తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఇల్లెందు ఏరియా హాస్పిటల్ లోని ఈ ఎన్ టి డాక్టర్ రవి తేజస్వి సేవలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కొనియాడారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం కొత్తగూడెం లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రవి తేజస్వి కి అవార్డు అందజేసి అభినందించారు. ఇటీవల డాక్టర్ రవి తేజస్వి ఇల్లెందు ఏరియా హాస్పిటల్ లో అరుదైన ముక్కు ఆపరేషన్ చేసి శభాష్ అనిపించుకున్నారు. శుక్రవారం కలెక్టర్ చే అవార్డు అందుకునే సందర్భంగా డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు, ఇల్లెందు వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ హర్ష వర్ధన్ తదితరులు ఉన్నారు.

## ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఐఎన్టియూసీ నియోజకవర్గ అధ్యక్షులు పాలకూర్ల ఐలేష్ గౌడ్ ఆధ్వర్యంలో సాగర్ రహదారి, మంచాల రోడ్డులోని ఆటో స్టాండ్ ల వద్ద కార్మిక యూనియన్ సభ్యులతో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి, ఐఎన్టియూసీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు పల్నాటి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం

■ పాల్గొన్న బిజెపి కౌన్సిల్ నెంబర్ కుంజా దర్మ





**భద్రాచలం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా, దేశభక్తి ఉత్సాహంతో నిర్వహించబడింది. భద్రాచలం బస్టాండ్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మా మాట్లాడుతూ 1857లో తొలి స్వాతంత్ర్య సమరం నుంచి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందే వరకు, మన దేశ చరిత్ర త్యాగాలతో, పోరాటాలతో రక్తసిక్తమైందని గుర్తుచేశారు. జల్లియన్‌వాలాబాగ్ నరమేధం, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్ వీరోచిత పోరాటం వంటి సంఘటనలు ఈ నేల గర్వకారణాలని అన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల రక్తం ఒక్క బొట్టు వృథా కాకుండా, ఈ దేశాన్ని బలంగా, గర్వంగా నిలుపుకోవడం ప్రతి భారతీయుడి పవిత్ర బాధ్యత అని పిలుపునిచ్చారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ భద్రత, అభివృద్ధి, రైతు%-%పేద సంక్షేమం, మౌలిక సదుపాయాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు.

ఆపరేషన్ సింధూర్ వంటి సైనిక విజయాలు, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడే ప్రభుత్వ ధైర్యసాహసాల నిదర్శనమని స్పష్టం చేశారు. దేశం కోసం చేసిన త్యాగాల జ్యోతి ఎప్పటికీ ఆరిపోకుండా, ప్రతి పౌరుడు దేశం కోసం జీవించే సంకల్పంతో ముందుకు రావాలని శ్రీ ధర్మా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు ములిశెట్టి రామ్మోహన్ రావు, ఆవుల సుబ్బారావు, చెల్లుబోయిన వెంకన్న,మండల ఉపాధ్యక్షులు ముత్యాల చంద్ర శేఖర్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు మునిశెట్టి నిఖిల్, యువమోర్చా మండల అధ్యక్షులు అన్నం హరీష్, మండల కార్యదర్శులు కనసాని శ్రీనివాస్, దురుసోజు పాండురంగ చారి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం

■ పాల్గొన్న బిజెపి కౌన్సిల్ నెంబర్ కుంజా దర్మ



**భద్రాచలం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా, దేశభక్తి ఉత్సాహంతో నిర్వహించబడింది. భద్రాచలం బస్టాండ్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మా మాట్లాడుతూ 1857లో తొలి స్వాతంత్ర్య సమరం నుంచి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందే వరకు, మన దేశ చరిత్ర త్యాగాలతో, పోరాటాలతో రక్తసిక్తమైందని గుర్తుచేశారు. జల్లియన్‌వాలాబాగ్ నరమేధం, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్ వీరోచిత పోరాటం వంటి సంఘటనలు ఈ నేల గర్వకారణాలని అన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల రక్తం ఒక్క బొట్టు వృథా కాకుండా, ఈ దేశాన్ని బలంగా, గర్వంగా నిలుపుకోవడం ప్రతి భారతీయుడి పవిత్ర బాధ్యత అని పిలుపునిచ్చారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ భద్రత, అభివృద్ధి, రైతు%-%పేద సంక్షేమం, మౌలిక సదుపాయాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు. ఆపరేషన్ సింధూర్ వంటి సైనిక విజయాలు, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడే ప్రభుత్వ ధైర్యసాహసాల నిదర్శనమని స్పష్టం చేశారు. దేశం కోసం చేసిన త్యాగాల జ్యోతి ఎప్పటికీ ఆరిపోకుండా, ప్రతి పౌరుడు దేశం కోసం జీవించే సంకల్పంతో ముందుకు రావాలని శ్రీ ధర్మా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు ములిశెట్టి రామ్మోహన్ రావు, ఆవుల సుబ్బారావు, చెల్లుబోయిన వెంకన్న,మండల ఉపాధ్యక్షులు ముత్యాల చంద్ర శేఖర్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు మునిశెట్టి నిఖిల్, యువమోర్చా మండల అధ్యక్షులు అన్నం హరీష్, మండల కార్యదర్శులు కనసాని శ్రీనివాస్, దురుసోజు పాండురంగ చారి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో ఘనంగా సండ్ర వెంకట వీరయ్య జన్మదిన వేడుకలు



**తల్లాడ, నవభూమి, ఆగస్టు 15:** తల్లాడలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య జన్మదిన సందర్భంగా తల్లాడ బి ఆర్ ఎస్ పార్టీ మరియు తల్లాడ సండ్ర యువత ఆధ్వర్యంలో రెడ్డెం వీర మోహన్ రెడ్డి గృహమునందు భారీ కేక్ కట్ చేసి జై సండ్రా నినాదాలతో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి, తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, తల్లాడ టౌన్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివిఆర్, తల్లాడ సొసైటీ వైస్ చైర్మన్ కటికి నరసారావు. బి ఆర్ఎస్ పార్టీ యువజన విభా గంఅధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, జోనల్ చైర్మన్లు బద్దం కోటిరెడ్డి, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ బీసీ సెల్ అధ్యక్షులు కోడూరి వీర కృష్ణ, పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి), ఇంజం కృష్ణార్జున రావు, నెలవల్లి నరసింహారావు, కంపాటి జమలయ్య, దగ్గుల రాజశేఖర్ రెడ్డి, తెల్లూరి రఘు, వరపర్ల ఉదయ్, జొన్నలగడ్డ కిరణ్, బి ఆర్ఎస్ పార్టీ యువజన విభాగం కార్యదర్శి కాంపాటి శశి కుమార్, బి ఆర్ఎస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు సంగసాని శ్రీను, సోషల్ మీడియా విభాగం పమ్మి కృష్ణారావు, శివ, రేగళ్ల సత్యం, దేవేందర్, ఇస్నాపల్లి వీరయ్య, తల్లూరి నరసింహ, అద్దంకి యాకోబు ముఖ్య నాయకులు కార్యకర్తలు యువత ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# స్వాతంత్ర్య వేడుకల్లో శతాధిక వృద్ధుడు ఇబ్రహీం సాబ్





**కొత్తగూడెం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** చంద్రుగొండ, అన్నపురెడ్డి పల్లి మండల ఖాజీ కార్యాలయం చంద్రుగొండ లో ఖాజీ షబ్బీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మరియు 114 సంవత్సరాల వయోవృద్ధులు మహమ్మద్ ఇబ్రహీం సాబ్ పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు, షూ పంపిణీ





**తల్లాడ, నవభూమి,ఆగష్టు 15:** తల్లాడ మండలంలోని అంజనాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దాత ప్రవాస భారతీయురాలు అను మోలు స్వాతి బ్యాగులు, షూ 40 మంది విద్యార్థులకు వీటిని పంపిణీ చేశారు మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్, అయినాపురం మాజీ సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, మాజీఎంపీటీసీ కొమ్మినేని ప్రభాకర్ చేతుల మీదుగా విద్యా

# లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కొత్తగూడెం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం దత్తత సరస్వతి శిశు మందిర్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ జాతీయ జెండాని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో లయన్ కోనేరు పూర్ణచందర్రావు, తాటిపల్లి శంకర్ బాబు, పల్లపోతు శ్రీనివాస్, మొరిశెట్టి మోహన్ రావు, భవాని ప్రసాద్, పిల్లి రాజేశ్వరరావు, కోనేరు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఉత్తమ అధికారులకు ప్రశంసలు





**జూలూరుపాడు, ఆగస్ట్ 15 (నవభూమి ప్రతినిధి)** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా భద్రాద్రి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా శుక్రవారం ప్రభుత్వ అధికారులు అభినందనలు అందుకున్నారు.మండలంలో విధులు నిర్వహిస్తున్న ఐదుగురు ప్రభుత్వ ఉద్యోగులు ఉత్తమ సేవా అవార్డులను అందుకున్నారు. వారిలో పోలీస్ శాఖలో ఇద్దరు, పంచాయతి రాజ్ శాఖలో ఇద్దరు, విద్యుత్ శాఖ లో ఒకరు, రెవెన్యూ శాఖలో ఒకరు, వైద్య ఆరోగ్య శాఖ లో ఒకరు ప్రశంసలు పొందారు.

వివరాలు ఇలా ఉన్నాయి.స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న గిర్దావర్ చీమల ఆది నారాయణ అందించిన సేవలకు గాను ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కనకపుడి దయానంద్,నిఘా విభాగం లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ముళ్ళపాటి మురళి ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

మండల పంచాయతీ అధికారిగా పని చేస్తున్న తులసీరామ్ విధి నిర్వహణలో కనబరచిన ఉత్తమ సేవలను గుర్తించి ఉత్తమ సేవా పతకంతో ప్రభుత్వం అభినందించింది. మండల పరిధిలోని వెంగన్న పాలెం గ్రామ పంచాయతీ లో ఉత్తమ సేవలు అందించిన పంచాయతి కార్యదర్శి గోరపుడి లక్ష్మీ నారాయణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఉత్తమ సేవా పతకాన్ని అందుకున్నారు. జూలూరుపాడు విద్యుత్ శాఖ లో టౌన్ లైన్ మెన్ గా పనిచేస్తున్న నల్లగట్ల భాస్కరరావు ఉత్తమ సేవా పతకాన్ని అందుకున్నారు.మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సి హెచ్ ఓ విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ ప్రశంసా పత్రం అందుకున్నారు.



వరంగల్ లో జరిగిన మరొక కార్యక్రమంలో అటవీ శాఖ ఉన్నత అధికారుల చేతుల మీదుగా ఉత్తమ సేవా పతకాలను స్థానిక అటవీ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఎఫ్ ఆర్ ఓ ప్రసాద రావు, పాప కొల్లు బీట్ ఆఫీసర్ విజయ లక్ష్మి,కంప్యూటర్ ఆపరేటర్ మోతి లాల్,అందుకున్నారు.

# ఉత్తమ ఉద్యోగ సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేసిన ఐటీడీఏ పీఓ బి రాహుల్





**భద్రాచలం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి –** మారుమూల ప్రాంతం ఆదివాసి గిరిజన గిరిజన కుటుంబాలకు మరియు విద్యార్థిని విద్యార్థులకు విశిష్ట సేవలు అందించిన అధికారులకు ఉద్యోగులకు ఉపాధ్యాయులకు మరియు సిబ్బందికి ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాలు అందించడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు సాయంత్రం ఐ టి డి ఏ క్రీడా మైదానంలో విధి నిర్వహణలో విశిష్ట అందించిన ఉద్యోగులకు ఆయన ప్రశంసా పత్రాలు అందించిన అనంతరం మాట్లాడుతూ గిరిజనుల కోసం సేవలందించడానికి ఏజెన్సీ ఏరియాలో పనిచేస్తున్న మనం వారికి చెందవలసిన సంక్షేమ పథకాలు సకాలంలో అందించడానికి కృషి చేయాలని అలాగే ఐటీడీఏ కార్యాలయానికి కానీ ఆదివాసి గిరిజన మండలాలలోని కార్యాలయాలకు వచ్చే గిరిజనులకు మర్యాదపూర్వకంగా పలకరించి వారికి కావలసిన పనులు చేసి పెట్టాలని తెలుపుతూ ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు తీసుకున్న అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఏవో సున్నం రాంబాబు, డి ఎం జి సిసీ సమ్మయ్య, ఏపీ ఓ పవర్ వేణు, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏడిఎంహెచ్వో సైదులు, డిప్యూటీఎంహెచ్వో చైతన్య, ఏటీడీఓ అశోక్ కుమార్, రమేష్,రిటైర్డ్ ఏసీఎంఓ రమణయ్య, ఇతర శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, గిరిజన విద్యార్థినీ విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సెయింట్ జోసెఫ్స్ హైస్కూల్లో 79వ స్వాతంత్ర వేడుకలు





**రుద్రంపూర్ ఆగస్టు 15 నవభూమి:**సెయింట్ జోసెఫ్స్ హైస్కూల్లో ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి చే పతాక ఆవిష్కరణ జరిగినది. అనంతరం స్కూల్ విద్యార్థిని విద్యార్థులచే దేశ భక్తి తో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ జెరోమియాస్ మరియు బ్రదర్ దయాబాన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

నవభూమి



# చెరువు కట్టలపై జాతీయ జెండాల ఆవిష్కరణలు







**టేకులపల్లి ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి :** స్వాతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా అమృత్ సరోవర్ పథకంలో భాగంగా టేకులపల్లి మండలంలోని గొల్లపల్లి, పెగళ్లపాడు, కోయగూడెం గ్రామ పంచాయతీల్లో ఉన్న చెరువు కట్టలపై జాతీయ పతాకాన్ని అధికారులు ఎగురవేశారు. గొల్లపల్లి సాయమ్మ చెరువు కట్టపై జాతీయ పతాకాన్ని టేకులపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బైరు మల్లేశ్వరి ఎగురవేసినారు. కట్టపై మొక్కలు నాటారు. అదేవిధంగా పెగోళ్లపాడులోని సాంబయ్య కుంట వద్ద జాతీయ పతాకాన్ని ఏపిఓ శ్రీనివాస్, కోయగూడ%శీ% వెంకటప్పయ్య చెరువు వద్ద ఈసి తిరుపతయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి జేఎల్ గణేష్ గాంధీ, కార్యదర్శిలు కృష్ణ చైతన్య, సతీష్, వసంతరావు, టిఏలు స్వప్న, భీముడు, ఎఫ్ఏలు బాలాజీ, సాగర్, రామ్ చందర్, చెరువు ఆయకట్టదారులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# దిశా ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కొత్తగూడెం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** దిశా ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ అధ్యక్షతన స్వాతంత్ర దినోత్సవ వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సామాజిక కార్యకర్త, పట్టణ ప్రముఖ యోగా గురువులు గుమలాపురం సత్యనారాయణ విచ్చేసి స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యమును తెలియజేశారు. కల్పన, రజిని, దివ్య తదితరులు పాల్గొన్నారు.



# నేతాజీ స్టేడియంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

■ **మెగా రక్తదానం చేసిన నేతాజీ వాకర్స్**






**మణుగూరు ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** నేతాజీ స్టేడియం లో మువ్వన్నెల జెండా రెప రేపలాడింది. శుక్రవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానంలో నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రావులపల్లి రామ్మూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నేతాజీ వాకర్స్ క్లబ్ అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మణుగూరు ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ వైద్యులు సునీల్ రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో 35 మంది నేతాజీ వాకర్స్, యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ



సందర్భంగా రామ్మూర్తి, గౌరవ అధ్యక్షులు ఎన్ విజయ భాస్కర్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రమాదాల బారిన పడిన వారికి అత్యవసర పరిస్థితిలో సంబంధించిన గ్రూపు బ్లెడ్ అందుబాటులో లేక ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ రక్తదాన శిబిరం ద్వారా ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టొచ్చని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి వడ్డానం రమేష్, ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు పుచ్చకాయల శంకర్, కటకం సతీష్, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, జాయింట్ సెక్రెటరీ రాజేంద్రప్రసాద్, గోల్డ్ షాప్ శంకర్, అమర కిరణ్, ఏలియా, రామ్ రెడ్డి, నాగేశ్వరరావు, సుమన్, అలవాల రాంబాబు, దేశబోయిన తిరుపతిరావు, వంగా సంతోష్, తిరుమల శ్రీనివాసరావు, కనుకు రమేష్, రామకృష్ణ, రావులపల్లి ప్రభాకర్ తదితర వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆపద కాలంలో ఆదుకునేందుకు రక్తదానం

■ **మణుగూరు మొబైల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం**




**మణుగూరు ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** ఆపద కాలంలో ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని మణుగూరు మొబైల్ (రిపేరింగ్) అసోసియేషన్ అధ్యక్షులు శంకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం 79 వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మణుగూరు 100 పడకల ఏరియా ఆసుపత్రిలో మొబైల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు రక్తదానం చేశారు. ప్రాణపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, రక్తదానం చేయడం ద్వారా చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఈ సందర్భంగా మొబైల్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి అన్నారు.

**రక్తదానం ప్రాణదానం..**

ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ వైద్యులు డాక్టర్ సునీల్ మాట్లాడుతూ .. రక్తదానం ప్రాణదానమని ఒక్క బాటిల్ రక్తం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుందన్నారు. రక్తదాన శిబిరాల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి ప్రమాదాలు జరిగి వచ్చే రోగాలకు అవసరమైన రక్తాన్ని వెంటనే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన రక్తాన్ని ఆస్పత్రి రక్త నిల్వ కేంద్రంలో భద్రపరిచి అత్యవసర సమయాల్లో ప్రమాదంలో గాయపడిన, క్షతగాత్రులకు, ప్రసవ సమయంలో అవసరమున్న గర్భిణీలకు ఉచితంగా అందించనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా స్వచ్ఛందంగా రక్తం ఇవ్వడానికి ముందుకు వచ్చిన మణుగూరు మొబైల్ అసోసియేషన్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ రక్తదాన శిబిరంలో శ్రీకాంత్, తేజావత్ సురేష్, ధర్మ, రవళి రాము, ఆరు రఫీ, పూర్ణచందర్రావు, సద్దాం, నవాబ్ సద్దాం, రవికుమార్, సురేష్ భవాని, భగవత్ రాంపూరి, జావిద్ ఖాన్, వంశీ, ప్రసాద్, కృష్ణ, స్టార్ మొబైల్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్య ఫలాలు: తాసిల్దార్ ఉషా శారద



**ఏర్రుపాలెం,నవభూమి,ఆగస్టు15:** నేడు మనంఅనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు మహనీయుల త్యాగాల ఫలితమని ప్రతి ఒక్కరూ వారిఆశయ సాధనలో పునర అంకితంకావాలని తహసిల్దార్ మన్నెఉషా శారద పేర్కొన్నారు.మండల వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్క రించుకొని శుక్రవారం అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు,పాఠశాలలలో జాతీయజెండాలను ఎగరవేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మన్నె ఉషా శారద,పోలీస్ స్టేషన్ లోఎస్సై రమేష్ బాబు,ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి,ఎంఈఓ కార్యాలయం మురళీమోహన్రావు,ఐకెపి కార్యాలయం లో ఏపిఎం హరినారాయణ,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో సాయిశివ, బనిగండ్లపాడు ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ ప్రశాంత్,జమలాపురంశ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంకార్యాలయంలో ఈవో కొత్తూరు జగన్మోహన్రావు, ఎర్రుపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం ప్రత్యేక అధికారి ఎంపీడీవో బి సురేందర్ జాతీయ జెండాలనుఎగరవేసి స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలుతెలిపారు.అదేవిధంగా ఎర్రు పాలెం సొసైటీకార్యాలయంలో సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు, రాజుపాలెం సొసైటీ కార్యాలయంలో అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి,అయ్యవారిగూడెం సొసైటీ కార్యాలయంలో అధ్యక్షులు అనుమోలుసాంబశివరావులు కార్యాలయ సిబ్బందితో కలిసి జాతీయ జెండాలని ఎగురవేసి స్వీట్లు పంచారు. తమ పదవీకాలం పొడిగించడంతో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,వ్యవసాయశాఖమంత్రి తుమ్మ ల నాగేశ్వరావు చిత్రపటాలకి పాలాభి షేకం నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోమండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,బిఆర్ఎస్ కార్యా లయంలోమండల కార్యదర్శి శ్రీనివాస రెడ్డి ,తెలుగుదేశం కార్యాలయంలో సీనియర్ నాయకులు జవాజి భాస్కరరావుజాతీయ జెండాలనుఎగురవేసిప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండా లను నెరవేశారు.ప్రైవేటు పాఠశాల లో పాఠశాలలకరస్పాండెంట్స్ జాతీయ జెండాలను ఎగరవేసివిద్యార్థులకు స్వీట్లు పంచారు.

# జండా ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ





**టేకులపల్లి ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా టేకులపల్లి మండలంలోని బి ఆర్ ఎస్ నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, జాతీయ జెండాను ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొమ్మెర వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్, మాజీ ఎంపీటీసీలు జాలాది అప్పారావు, భూక్యా బాలకృష్ణ, నాయకులు బానోతు రామ నాయక్, శివ కృష్ణ , తేజావత్ రవి,భూక్యా లాలూ నాయక్, మాలోతు సురేందర్, చందర్, బన్సీలాల్,మూడు బాలు,కృష్ణ నాయక్,వీరు బానోతు, నానబాల భిక్షం, ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**అశ్వాపురం ఆగస్టు 15 నవభూమి:** అశ్వాపురం మండలంలోని అశ్వాపురం వర్తక సంఘం ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.లిరాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఎస్కేటి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్తక సంఘం నాయకులకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ భారతదేశం సార్వభౌమ సర్వోత్తమమైన కుల మత వర్ణ విభేదాలు లేకుండా మన దేశ పరిపాలన ఉంటుందని, మన దేశంలో స్వేచ్ఛ స్వతంత్ర హక్కుల ప్రతి ఒక్కరికి ఉంటాయని, దేశం కోసం పోరాడి ప్రాణ త్యాగం చేసిన అమరవీరులకు స్వాతంత్ర సమరయోధులకు భారతదేశ సైనికులకు దేశ ప్రజలు ఎల్లప్పుడు రుణపడి ఉంటారని అదేవిదంగా జెండాలోని మూడు రంగులు వలె దేశం ఎప్పుడు సస్యశ్యామలంగా, శాంతియుతంగా,ప్రాణ త్యాగాలు చేసిన సైనికులకు స్ఫూర్తిగా దేశ ప్రజలు ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు రేపాక వెంకటరమణ వర్తక సంఘం నాయకులు కోటగిరి సందీప్, నాయకులు బచ్చు స్వరాజ్యరావు జగదంబ రాథోడ్ మరియు హమాలీలు, తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**ఉప్పల్, నవభూమి, ఆగస్టు 15 –** చిల్కానగర్లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. చిల్కానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై స్థానిక నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది వీరుల త్యాగ ఫలమే నేటి స్వాతంత్ర్యం అని తెలిపారు.

# అమరవీర ప్రాణ త్యాగాలే నేటి స్వాతంత్ర ఫలాలు

- ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా





**కొత్తగూడెం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** 79వ స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో భాగంగా రామవరం భగత్ సింగ్ శాఖలో పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే, ఫహీమ్ దాదా పాల్గొని తివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రం కోసం భరతమాత సంఖ్యల విముక్తి కోసం బ్రిటిష్ ముష్కరులపై పోరాడి ప్రాణ త్యాగం చేసిన అమరులను స్మరించుకునే రోజు అని మహాత్మా గాంధీ, లాలాలజపతిరాయ్, భగత్ సింగ్ అల్లూరి సీతారామరాజు రాజ్గురు సుఖదేవ్ మరెందరో ప్రాణ త్యాగాలతో వచ్చిన స్వాతంత్ర ఫలాలు నేడు మనం అనుభవిస్తున్నామని వారి ఆశయ సాధన కోసం దేశం మరింత అభివృద్ధి పదంలో ముందుకు సాగాలని దేశ ప్రజలంతా ఐక్యతతో ముందుకు నడవాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో దబ్బేటి గురుమూర్తి, ఖయ్యూమ్, హనీఫ్, యాకుబ్, సవాటి స్వామి, యూసబ్, కోరిమి సురేష్, దస్తగిర్, రసూల్, జానీ, రహీం, రాజేష్, షబ్బీర్, జమీల్, రణధీర్, అఫ్రోజ్, సంజయ్, తదితరులు పాల్గొన్నారు

# ధన్బాద్ గ్రామపంచాయతీలో 79వ స్వాతంత్ర్య వేడుకలు

- కాంగ్రెస్ కార్యకర్త సునీల్ ఆధ్వర్యంలో వేడుకలు





**రుద్రంపూర్ ఆగస్టు 15 నవభూమి:** చుంచుపల్లి మండలం ధన్బాద్ గ్రామపంచాయతీలో 79వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని ముందుగా స్వాతంత్రం కోసం త్యాగాలు చేసిన అమరవీరుల ఫోటోలకు గ్రామ పెద్దలు పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం గొల్ల మల్లయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ బ్రిటిష్ వారి పరిపాలనలో మనం 200 సంవత్సరాలు బానిసలుగా మగ్గడం జరిగింది. వారి వ్యాపార నిమిత్తం మన దేశం వచ్చి మన ఖనిజ సంపదను మొత్తం కొల్లగొట్టి భారతీయులను బానిసలుగా మార్చుకున్న తరుణంలో భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో వీరులు, మహానుభావుల త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర దినోత్సవం అని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మన దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలి, దేశ పురోగతికి దోహదపడే సామర్థ్యం, పర్యావరణ పరిరక్షణ, చట్టాన్ని గౌరవించడం, తోటి వారికి సహాయపడటం, దేశ ప్రజల కోసం మంచి పనులు చేయడం, బాధ్యతాయుతమైన పౌరులుగా ఉంటూ దేశాభివృద్ధికి కృషి చేయడం వంటివి ప్రతి పౌరుడు చేయాలనే సూచించారు. ఈ కార్యక్రమానికి సునీల్, నగేష్, కీర్తి కుమార్, శ్రీరాములు, సాయి, శేఖర్, భాస్కర్ రావు, మల్లయ్య, జె రాందాస్, శంకర్, సూరిబాబు, కీర్తి రవీందర్, ఈశ్వర్, హరిబాబు, డాక్టర్ రాము, జే భాస్కర్, శీను, భాస్కర్, డేవిడ్, నందన్, రచ్చ రవి, నరేష్, ప్రశాంత్ బాబు, ప్రేమ్ కుమార్ నాయక్, శ్రీదేవి నాయక్, నాగ, సౌజన్య, నాగలక్ష్మి, తులసి, పద్మ, తార, ఈశ్వరమ్మ, రాజ్యలక్ష్మి, సిహెచ్ తులసి, ఆకుల తులసి, పీహెచ్ భవ్య, కె ఉమా, అశ్విని, శారద, లక్ష్మి, పర్వీన్, తరణి చోటు, తదుపరులు పాల్గొన్నారు

# పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కొత్తగూడెం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** శతాబ్దాల పాటు పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామని, ఎందరో త్యాగాల ఫలితంగా స్వాతంత్రం వరించిందని, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, గాంధీజీ వంటి స్వాతంత్ర్య సమరయోధుల పాత్ర వెలకట్టలేనిదని కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించిన అనంతరం వారు మాట్లాడారు. బ్రిటిష్ పాలనలో ఆనాడు యేండ్ల తరబడి దేశ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రాణాలకు తెగించి ఆంగ్లేయులపై పోరాటం చేసి స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామనే విషయాన్ని గుర్తు చేశారు. పోరాట, త్యాగాల మీద ఏర్పడిన భారతదేశం నేడు ప్రపంచంలోని అన్ని దేశాలతో పోటీ పడుతున్నదని అభిప్రాయపడ్డారు. రానున్న రోజుల్లో మన దేశం అత్యంత శక్తివంతమైన దేశంగా ఎదుగుతుందని చెప్పారు. మన దేశ ప్రజాస్వామ్య





వ్యవస్థ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, సంపూర్ణ స్వేచ్ఛతో ఇక్కడి ప్రజల జీవన విధానం ఉండడం మన దేశ గొప్పతనం అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జేవిఎస్ చౌదరి, బాలపాసి, మాజీ ప్రజాప్రతినిధులు పరమేష్ యాదవ్, తలుగు అనిల్, మసూద్, జయంతి మసూద్, కొల్లు పద్మ, భూక్య పద్మ, వశ్యా నాయక్, నాయకులు మంద హనుమంతు, ఆకుల సుధాకర్, పూర్ణ, మహిళా కాంగ్రెస్ నేతలు వాణి రెడ్డి, హైమావతి, యూత్ కాంగ్రెస్ శ్రేణులు పాల సత్యనారాయణ రెడ్డి, సంపత్, రామ్మూర్తి, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సత్య ప్రకాష్‌కు ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు



**అశ్వాపురం ఆగస్టు 15 నవభూమి:** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల ల ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు ను మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సత్య ప్రకాష్ కు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అందజేశారు శుక్రవారం కొత్తగూడెం పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో 24 25 వ సంవత్సరంలో బాధ్యతాయుత ఉద్యోగ మరియు కర్తవ్య నిర్వహణలో చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించింది ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నోడల్ అధికారి హెచ్ వెంకటేశ్వరరావు కి అవార్డు గ్రహీత సత్య ప్రకాష్ ధన్యవాదాలు తెలియజేశారు

## విద్యుత్ లైన్‌మెన్‌కు మంత్రి తుమ్మల ప్రశంస



**అశ్వాపురం ఆగస్టు 15 నవభూమి:** విద్యుత్ సరఫరాలో ఏదైనా లోపం వస్తే అందరికీ గుర్తొచ్చే పేరు శ్రీను. విద్యుత్ సమస్య ఏదైనా, అది రాత్రి ఐనా, పగలైనా విద్యుత్ వినియోగదారుడు నుండి.... ఫోన్ వస్తే చాలు. నిమిషాల్లో వాలిపోయి. ఎంతటి సమస్య అయినా పరిష్కారం చూపుతాడు ఈ శ్రీనివాస్. యన లక్షణం ఉత్తమ సేవా అవార్డు లక్ష్యం వైపు అడుగు వేపించింది. అశ్వాపురం మండలం మొండికుంట విద్యుత్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్న చేకూరి శ్రీనివాస్ కు ఉత్తమ ప్రశంసా అవార్డు లభించింది. మండల పరిధిలోని ప్రజలకు విద్యుత్‌లో ఉత్తమ సేవలు అందించినందుకు ఆయన ఈ అవార్డు కలెక్టర్ జితేష్ వి. పాటిల్.. చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డు తీసుకున్న శ్రీనివాసును మండలం లో పలువురు అభినందనల వర్షం కురిపిస్తున్నారు

## అమ్మానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెూమ్ ఫర్ డిజేబుల్డ్ ఆశ్రమంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### దివ్యాంగులు, వృద్ధులకు పండ్ల పంపిణీ

**హైదరాబాద్ 15 ఆగస్టు ( నవభూమి ):** హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్‌లోని కవాడిగూడ హెూమ్ ఫర్ డిజేబుల్డ్ ఆశ్రమంలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అమ్మా నీ ఫౌండేషన్ ఫౌండర్ చైర్‌పర్సన్ అమ్మా నీ మలుగు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఆమె, అనంతరం ఆశ్రమంలో నివసిస్తున్న దాదాపు 500 మంది దివ్యాంగులు, వృద్ధులకు పండ్లు మరియు పలహారాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశభక్తి అనేది కేవలం జెండా ఆవిష్కరణలో మాత్రమే కాదు, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడం కూడా దేశభక్తిలో భాగమని ఆమె భావోద్వేగంగా పేర్కొన్నారు.ఆశ్రమ వాసులు, నిర్వాహకులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఆమెతో పాటు కార్యక్రమంలో ఎస్ఐ నాగేశ్వరరావు, ముప్పర్తి లక్ష్మీ బాబు, ఆశ్రమ సిబ్బంది, అమ్మా నీ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

■ జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పి రోహిత్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించి, అధికారులు సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు మరియు సిబ్బందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. మాతృభూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి మనకు సమకూర్చిపెట్టిన ఈ స్వాతంత్ర్య భారతదేశం నేటితో 78 వసంతాలను పూర్తి చేసుకుందని,ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం వంటి జాతీయ పండుగలు సమాజానికి మన వంతు సేవలను ఏ విధంగా అందజేయాలో గుర్తు చేస్తాయన్నారు.పోలీస్ అధికారులు,సిబ్బంది పూర్తి బాధ్యతతో పనిచేయాలని,పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతిఒక్కరిని సమానంగా చూడటం ,ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మనం సాధించుకున్న స్వాతంత్ర్య



దేశానికి సార్ధకత అని అన్నారు.భిన్న భాషలు,భిన్న జాతులు,భిన్న మతాల కలయిక మన భారత దేశం అని,ఇన్ని విభిన్న సంస్కృతి, సాంప్రధాయలున్న వ్యక్తులు లేదా సమూహాల మధ్య సామరస్యం ఐక్యత భిన్నత్వంలో ఏకత్వాన్ని సూచిస్తుందని, భారతీయులుగా పుట్టినందుకు మనందరం గర్వపడాలన్నారు. ప్రతిఒక్కరూ తమ పనిని మెరుగుపరుచు కుంటూ ముందుకెళ్లాలని, ప్రజలు పోలీస్ శాఖ నుండి ఆశిస్తున్న అంచనాలను అందుకోవాలని, మన విధులను అంకితభావంతో నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్లు సీ. హెచ్ శ్రీనివాస్, ఇ.శ్రీనివాస్ డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, కార్యాలయ ఏఓ మంజ్యా నాయక్, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కొత్తగూడెం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కొత్తగూడెం జి ఎం కార్యాలయములో జి ఎం ఎం. షాలేం రాజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కొత్తగూడెం ఏరియా ప్రధాన వేడుకలు ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ రుద్రంపూర్ లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఎస్ అండ్ పిసి, ప్రైవేట్ సెక్యూరిటి గార్డ్స్ వివిధ పాఠశాలల విద్యార్ధుల కవాతును ముఖ్య అతిది శఎం. షాలేం రాజు స్వీకరించారు. కొత్తగూడెం ఏరియా లో వివిధ గనుల్లో నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికన ఎనిమిది మంది ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. ఎస్,పిసి డిపార్ట్మెంట్ కమండేషన్ సర్టిఫికేట్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమములో సేవ అధ్యక్షురాలు జి. మధుర వాణి, కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జే. గట్టయ్య, ఐఎన్టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్



ఎం.డి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జాయింట్ సెక్రెటరీ ఏ. ఉపేందర్ బాబు, ఎస్.ఓ. టు జి.ఎం. శ్రీ జివి కోటి రెడ్డి, ఏరియా ఇంజినీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజీఎం (ఫైనాన్స్) కే. హన సమలత, ఏ.జి.ఎం. (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం(పర్సనల్) జి.వి. మోహన్ రావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓసి ఎం. శ్రీ రమేష్, ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, కాంట్రాక్ట్ కార్మికులు, మరియు ఇతర యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేయూ దూరవిద్య ప్రవేశాలకు గడువు పొడిగింపు

**ఖమ్మం, నవభూమి, ఆగస్టు 15:** కాకతీయ యూనివర్సిటీ పరిధిలో సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్ లైన్ ఎడ్యుకేషన్ (గతంలో ఎస్ డి ఎల్ సి ఈ) లో డిగ్రీ, పీజీ, డిప్లమా కోర్సులో ప్రవేశాల కోసం దరఖాస్తులను సెప్టెంబర్ 10 వ తేదీ వరకు పొడిగించినట్లు స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ గోపి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బిఏ, బీకాం, బిబిఏ తో పాటు ఎంఏ తెలుగు, ఇంగ్లీష్, హిందీ, సంస్కృతం, ఎకనామిక్స్, హిస్టరీ, రూరల్ డెవలప్ మెంట్, సోషియాలజీ, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్ మెంట్, మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్, ఎం కామ్, ఎమ్మెస్సీ సైకాలజీ, ఎన్విరాన్మెంట్ సైన్స్, గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, జువాలజీ, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్, ఎంసిఏ, డిప్లమా మొత్తం 43 కోర్సుల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఆన్లైన్, ఆఫ్ లైన్ లో వాటిని స్వీకరించనున్నట్లు తెలిపారు. ఫీజు, అర్హతలు తదితర వివరాలకు అధ్యయన కేంద్రం సెల్ నెంబర్ 8008811998, కేయూ దూరవిద్య కేంద్రం వెబ్ సైట్ఎస్‌డిఎల్‌సి ఈకేయూ. కో.ఇన్‌లో సంప్రదిశీచాలని గోపి వివరించారు. యుజిసి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బోర్డ్, ఆన్లైన్ డిస్టెన్స్ లెర్నింగ్ సంస్థల నిబంధనలు, యూనివర్సిటీ చట్టం మేరకు తరగతులు ఉంటాయని తెలిపారు

# రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు







**అశ్వాపురం ఆగస్టు 15 నవభూమి:** అశ్వాపురంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్లో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణ,గోపికల వేషధారణలో వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దొడ్డ రమేష్ మాట్లాడుతూ ముందుగా విద్యార్థులందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేస్తూ మన పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు జరుపుకోవడం సంతోషకరమైన విషయం అని, కృష్ణుడు,గోపికల వేషధారణలో వచ్చిన విద్యార్థులను మెచ్చుకుని,సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించారు.అనంతరం ఉట్టికొట్టే వేడుకలను ఘనంగా నిర్వహించి విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



**కొత్తగూడెం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** అందరిని స్వాతంత్ర ఫలాలు సమానంగా అందిన నాడే నిజమైన స్వాతంత్ర్యమని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. కొత్తగూడెం లో పలుచోట్ల నిర్వహించిన 79వ స్వాతంత్ర పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్నారు.బీసీ కార్యాలయంలో ఆయన జాతీయ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖండ భారత దేశంలో స్వేచ్ఛ సమానత్వం ఎంతో అవసరమన్నారు. నేడు పొందుతున్న స్వాతంత్ర ఫలాలు అందరికీ సమానంగా అందిన నాడే నిజమైన స్వాతంత్ర్యం అన్నారు. ఓటు దొంగతనం చేసిన బీజేపీకి అనుకూలంగా ఎలక్షన్ కమిషన్ ఉన్నట్టు ఆధారాలతో చూపిన భావి ప్రధాని రాహుల్ గాంధీకి అండగ నిలబడి కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

# 450 మీటర్ల జాతీయ జెండాతో వెల్లివిరిసిన దేశ భక్తి

- వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వినూత్నంగా తిరంగా ర్యాలీ
- ప్రత్యేక ఆకర్షణగా ప్లాస్టిక్ నివారణ యోధుడు తిప్పర్తి శివ







**జులురుపాడు, ఆగస్ట్ 15 (నవభూమి ప్రతినిధి)** మండల కేంద్రంలో వినూత్న రీతిలో 450 అడుగుల జాతీయ జెండా తో ప్రదర్శన నిర్వహించి దేశ భక్తిని,జాతీయత భావాన్ని పెంపొందించిన చారిత్రక ఘట్టం ఆవిష్కృతం అయింది. ఆరోగ్య సంరక్షణ,పర్యావరణ పరిరక్షణ,సామాజిక సేవ లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఆరోగ్య జీవన యాత్ర యోగ బృందం, వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం 79వ భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలో ఘనంగా జాతీయ పండుగ వేడుకలు నిర్వహించారు.మొదట ప్రధాన రహదారి పై కొమరం భీమ్ చౌరస్తా నుంచి 450 అడుగుల పొడవైన మువ్వన్నెల జాతీయ జెండాను పట్టుకొని వందలాది మంది ప్రజలు ప్రదర్శన ప్రారంభించారు.కిలోమీటర్ దూరంలో గల సాయి బాబా మందిరం వరకు వెళ్లి తిరిగి అంబేద్కర్ చౌరస్తాకు చేరుకొని మానవహారం నిర్వహించారు. దేశభక్తియుత గీతాలు ఆలపించారు.జై జవాన్, జై కిసాన్ వంటి నినాదాలు చేశారు.అన్ని రంగాల ప్రముఖులు తో ఏర్పడిన ఆరోగ్య జీవన యాత్ర బృందం మండలంలో అనేక ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచారు.ఆరోగ్య సంరక్షణ కు యోగ సాధన,మెరుగైన ఆరోగ్యం కోసం సాత్విక ఆహార నియమాల గురించి ప్రచారం చేస్తూ,పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం,వాటి సంరక్షణకు జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. ఈ బృంద సభ్యులు ప్రభుత్వ ఉద్యోగి తిప్పర్తి శివ ప్లాస్టిక్ నివారణ పై సమర శంఖం పూరించి ప్లాస్టిక్ వలన కలిగే దుష్పరిణామాలను వివరించే నినాదాలు ముద్రించిన ప్రత్యేకమైన దుస్తులు ధరించి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ప్రచారం చేస్తూ ప్రజలను ఆకట్టుకుంటున్నారు.సందర్భాన్ని బట్టి ప్రతి సామాజిక అంశాలపై స్పందిస్తూ వాకర్స్ క్లబ్ ప్రత్యేక గుర్తింపు సంపాదించింది.పొడవైన జాతీయ జెండా ప్రదర్శన ద్వారా దేశ భక్తిని పెంపొందించుటలో కృతకృత్యులయ్యారు. ఈ కార్యక్రమంలో కుల, మత,వర్గ,రాజకీయాలకు అతీతంగా అనేక మంది పాల్గొన్నారు.యోగ బృంద సభ్యులు వేల్పుల బోస్, బండ్ల వెంకట్, బాపట్ల వెంకటేశ్వరరావు,బాబీ, జాని,నవీన్,భాస్కర్,నరేష్, ఉడుతా వెంకటేశ్వర రావు,రాము,కమలాకర్,రాజకీయ నాయకులు నరేంద్ర, నాగుల్ మీరా, చాంద్ పాషా, వేల్పుల నరసింహా రావు, కోటేశ్వర రావు,రఫీ,వీరన్న,కిరణ్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అశ్వాపురం ఆగస్టు 15 నవభూమి:** అశ్వాపురంమండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ జాతిపిత మహాత్మా గాంధీ,రాజ్యాంగ రచయిత బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి జాతీయ జెండాను ఎగురవేశారు.వారు మాట్లాడుతూ ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ,హక్కులు ఎందరో అమరవీరుల త్యాగ ఫలితం అని,దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షుడు వెన్నా అశోక్,సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జున్ రావు, ఈదర సత్యనారాయణ, నక్కబోయిన్ పాపారావు, చిలకా వెంకట్రామయ్య, మండల ఎస్ సి సెల్ అధ్యక్షుడు చల్లా రాజేష్, బిసి సెల్ అధ్యక్షుడు భగవతపు సతీష్, నేలపట్ల సత్యనారాయణ రెడ్డి, రాసాల రమేష్ మామిల్ల రాము, శివ్వారపు డాక్టర్ బాబు, కడారి వేణు, మంగళగిరి రామకృష్ణ, మందా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# పీజీ కళాశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఖమ్మం, నవభూమి, ఆగస్టు 15 :** నగరంలోని కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలలో శుక్రవారం 59వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ ఆర్థికశాస్త్ర ఆచార్యుడు, మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీరంగం రాధాకృష్ణ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న అమరుల త్యాగాలను కొనియాడారు. విద్యార్థులు అంది వచ్చిన అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రణాళికతో ముందుకు సాగితే ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చున్నారు. సమాజంలో ఉన్నత స్థితికి చేరి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.








## కలెక్టరేట్‌లో జాతీయ పతాకావిష్కరణ చేసిన కలెక్టర్ జితేష్ వి పాటిల్







**కొత్తగూడెం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం క్యాంప్ కార్యాలయం, ఐడిఓసి కార్యాలయం (కలెక్టరేట్ ) లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే. వేణుగోపాల్, ట్రైని కలెక్టర్ శౌరబ్ శర్మ, డి ఆర్ డి ఓ విద్యా చందన, డిపిఓ చంద్ర మౌళి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అశ్వాపురం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**అశ్వాపురం ఆగస్టు 15 నవభూమి:** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం ఓరుగంటి వీరయ్య భవన్ నందు ఘనంగా నిర్వహించుట జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. యువత దేశాభివృద్ధికి చేసే కృషికి ముందువరుసలో ఉండాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, బేతం రామకృష్ణ, కాకా రాములు, బచ్చు వెంకటరమణ, మాదినేని రాంబాబు, మట్టా వీరభద్రారెడ్డి, తూము వీరరాఘవులు, బరాసు సంపత్, కొండాబత్తుల ఉపేందర్, బొజ్జా కృష్ణ, యన్నా సంగీతరావు, కాళిదాసు, గుర్రం చెన్నయ్య, కందాల వెంకటరెడ్డి, భూతం వెంకన్న, వేముల విజయ్, హర్ష నాయక్, కోలా శశికాంత్, బండ్ల రామచంద్రయ్య, మోసీన్, కుంజా జాను, సిలివేరు చంద్రయ్య , పాల్గొన్నారు

# విద్యార్థులు ఉన్నతమైన భావాలతో చదవాలి



**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు15 :** విద్యార్థులు ఉన్నతమైన భావాలతో చదివి గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తేవాలని జమలాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలునాగులంచజ్యోతి శ్రీ అన్నారు.జమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత స్వాతంత్ర్య దినోత్సవవేడుకలుఘనంగా నిర్వహించా రు.పాఠశాల హెచ్ఎంనాగులంచ జ్యోతిశ్రీ జాతీయ పతాకా విష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో గత విద్యా సంవత్సరంలో మండల స్థాయిలో పదవ తరగతి నందు ప్రథమస్థానం సాధించిన విద్యార్థి పాముల వరుణ్ సందేశ్ కు గ్రామ పెద్దలు ముల్లంగి గాబ్రియల్ 5000,నన్నపనేని రామారావు 2000,శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ సూపరిండెంట్ సాధు విజయకుమారి 1000 రూపాయలు అందించారు.ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు టాపర్స్ కు క్యాష్ ప్రైజ్,ఆరో తరగతి నుండి 9వతరగతివరకుఅత్యధిక హాజరు ఉన్న విద్యార్థులకుక్యాష్ ప్రైజ్ ను గ్రామ స్తులు అందించారు.పాఠశాల హెచ్ఎం నాగులంచ జ్యోతి శ్రీ మాట్లాడుతూ గ్రామ పెద్దల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని కోరారు.గత విద్యా సంవత్సరం మండల స్థాయిలో ప్రథమ స్థానంతో పాటు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినందుకు గ్రామ పెద్దలు పాఠశాల హెచ్ఎం నాగులంచ జ్యోతిశ్రీ ని ఘనంగాసన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ ముల్పూరి స్వప్న కుమారి,ముల్లంగి లాజరు,రామారావు, సాధు విజయకుమారి,ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ,చొప్పవరపు శ్రీని వాసరావు,గొల్లపూడి వెంకటేశ్వరరావు, అంకిరెడ్డి,నారాయణరెడ్డి,వెంకటకృష్ణ, లక్ష్మణరావు, మురళిపంచాయతీ సిబ్బంది ,ఉపాధ్యాయులు వేములపల్లి బాలకృష్ణ, వీరమాచనేని వత్సల దేవి,యాకోబు, సోమలక్ష్మి,సుమలత,తిరుమల,లక్ష్మి, శ్రీను,విద్యార్థులు,ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# కామేపల్లి ఏవో తారాదేవికి ఉత్తమ అవార్డు

- ప్రశంసా పత్రాన్ని అందజేసిన
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అభినందించిన జిల్లా అధికారులు
- హర్షం వ్యక్తం చేసిన అన్నదాతలు, మండల ప్రజలు



**కామేపల్లి,నవభూమి, ఆగష్టు 15 :** కామేపల్లి మండల వ్యవసాయ అధికారిణి బి. తారాదేవి ఉత్తమ అవార్డును అందుకున్నారు.79వ,స్వాతం త్ర్య దినోత్సవం సందర్భంగా ఖమ్మం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం జరిగిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురి శెట్టి చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారం అందుకున్నారు.బాధ్యతాయుతంగా,సమర్థ వంతంగా విధులు నిర్వహిస్తూ ఏవో వృత్తికే వన్నె తెచ్చారు. రైతులు, వ్యవసాయ కూలీల తో కలిసి క్షేత్రస్థాయిలో వ్యవసాయ పనులు నిర్వహిస్తూ మెలకువలను చెప్పుతూ వ్యవసాయ రంగ అభివృద్ధికి పాటుపడుతు న్నారు.రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ విశిష్ఠ సేవలు అందించినందుకు గాను ఆమెను ఈ అవార్డుకు ఎంపిక చేశారు.జిల్లాస్థాయిలో బెస్ట్ ఏవో గా తారా దేవి అవార్డు అందుకున్నందుకు వ్యవసాయ శాఖ ఉన్నతాధికా రులు అభినందించి ఆమె సేవలను ప్రశంసించారు.తారా దేవికి అవార్డు రావడం పట్ల మండల పరిధిలోని రైతులు, మండల ప్రజలు, అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.తమ కృషికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఈ సందర్భంగా ఏవో తారా దేవి పేర్కొన్నారు.మరింత బాధ్యతగా పనిచేసి రైతులకు సేవలందించి వ్యవసాయ రంగా అభివృద్ధికి పాటుపడి మండలాన్ని జిల్లాలోనే అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా అగ్రగామిగా నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తానని తారా దేవి వెల్లడించారు. గత రెండేళ్ల క్రితం ఏవో తారా దేవి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్థాయిలో మాజీ ఉపరాష్ట్రపతి యం.వెంకయ్య నాయుడు చేతుల మీదుగా రైతు నేస్తం అవార్డును,జిల్లాస్థాయిలో పిఎమ్ఆర్ అవార్డును కూడా అందుకోవడం జరిగింది.

## మణుగూరు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో...

# 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- 60 మంది పేద మహిళలకు చీరల పంపిణీ





**మణుగూరు ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** పట్టణంలోని వాసవీ సురక్ష బస్టాండ్ వద్ద మణుగూరు వాసవీ క్లబ్, వాసవీ వనితా వైభవం ఆద్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ అధ్యక్షుడు శ్యామ్, వాసవీ వనితా వైభవం అధ్యక్షురాలు బొగ్గవరపు అంజలి లు జండా ఆవిష్కరించారు. జాతీయ గీతాలను ఆలపించి దేశ స్వాతంత్రం కోసం స్వాతంత్ర సమరయోధులు చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సుమారు 60 మంది నిరుపేదలకు, మున్సిపాలిటీ సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వాసవీ సురక్ష బస్టాండ్ వద్ద జరిగే కార్యక్రమాలకు పుర ప్రజలు హాజరై వాసవీ క్లబ్ సేవలను గౌరవించడం అభినందనీయం అన్నారు. ఇటీవల మణుగూరు పట్టణంలో ప్రయాణికుల సౌకర్యార్థం సిమెంట్ బల్లలు ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, వర్తక సంఘం అధ్యక్షులు దోసపాటి నాగేశ్వరరావు, కంకటాల సాయి, ఐపీసీ బండారు నరసింహారావు, జిల్లా జాయింట్ సెక్రటరీ చిట్టూరి శేషు బాబు, జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, చిత్తలూరి రమేష్, వడియాల ప్రభాకర్, సుగ్గల భాను, వెచ్చా చంద్ర శేఖర్, మోహన్ రావు, బొడ్డు పుల్లారావు, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చేయూత అందిస్తున్న జ్యోతి కిరణ్

## దూర ప్రాంత విద్యార్థుల రవాణా కోసం నెలకు 6 వేల రూపాయలు సహాయం



**అశ్వాపురం ఆగస్టు 15 నవభూమి:** అశ్వాపురం మండల పరిధిలోని పేరుఎన్నిక గల నెల్లిపాక బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న దూర ప్రాంత విద్యార్థుల రవాణా ఖర్చులు కోసం ప్రతీ నెల తన జీతం నుండి ఆరు వేల రూపాయలు వితరణగా అందిస్తానని ఆ పాఠశాలలో శుక్రవారం జరిగిన79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రకటించిన ఆ పాఠశాల అటెండర్ జ్యోతి కిరణ్. ఆ పాఠశాలకు దూరప్రాంతాల నుండి వస్తున్న విద్యార్థులకు గత రెండు సంవత్సరాలుగా గ్రామస్థులు, గ్రామ పెద్దలు తలాకొంత అమౌంట్ వేసుకొని రవాణా ఖర్చులు భరించేవారు. ఈ సంవత్సర%శీ% దాతలు ఎవరు ముందుకు రాకపోవడం తో ఆ పాఠశాల కు వచ్చే విద్యార్థులు ఆ పాఠశాల మానే పరిస్థితి వచ్చింది అని తెలుసుకున్న అటెండర్ జ్యోతి కిరణ్ మానవత్వం తో స్పందించి విద్యార్థుల భవిష్యత్తు అలోచించి తన వంతు సహాయం గా నెలకు ఆరు వేల రూపాయలు విద్యార్థుల రవాణా ఖర్చుకు ఇస్తానని తెలపడంతో స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన గ్రామస్థులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అటెండర్ జ్యోతి కిరణ్ ప్రకటన స్ఫూర్తిగా తీసుకొని అదే పాఠశాలలో బోధన చేసే హిందీ ఉపాధ్యాయులు రాంబాబు ఒక నెలకు విద్యార్థుల రవాణా ఖర్చు కు పదివేల రూపాయలు అందిస్తానని ముందుకు రావడం జరిగింది.మరొక ధాత నెల్లిపాక పంచాయితీ మాజీ ఉప సర్పంచ్ అక్కిన అచ్యుతరామారావు విద్యార్థుల రవాణా ఖర్చుకోసం ఒక నెలకు పదివేల రూపాయలు అందించడం జరిగింది. విద్యార్థుల భవిష్యత్ కోసం మరికొందరు దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంగా విద్యార్థుల రవాణా ఖర్చుకోసం నేలనేల ఆరు వేల రూపాయలు అందిస్తానని తెలిపిన అటెండర్ జ్యోతి కిరణ్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్కా శంకర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15 (నవభూమి ప్రతినిధి) :** మహనీయుల త్యాగాలు ఎప్పటికీ వృధాగా కానివ్వమని, మహనీయుల త్యాగాలను నిరంతరం స్ఫూర్తిగా తీసుకోవాలని తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. విద్యార్థులు చదువుల్లో రాణిస్తే అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామని అన్నారు. శుక్రవారం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని తట్టిఅన్నారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగాల ఫలితమే నేడు స్వాతంత్ర్య దినోత్సవం అన్నారు. ఎందరో మహానుభావుల త్యాగంతోనే మనమందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామన్నారు. స్వాతంత్ర సమరయోధులు పట్టు వదలకుండా రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకొచ్చి బ్రిటిష్ వారు తలదించుకునేలా చేశారని గుర్తు చేశారు. అప్పటినుండి మన భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా చరిత్ర పుటలల్లో నిలిచిపోయిందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహనీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పాఠశాలలో 10 జీపీఏ సాధించే విద్యార్థులకు రూ.10 వేలు, 9కి పైగా జీపీఏ సాధించే విద్యార్థులకు రూ.5 వేల నగదు బహుమతి ఇస్తామని ప్రకటించారు. ఉన్నతమైన ఫలితాలు తీసుకొచ్చేందుకు ఉపాధ్యాయులు ప్రయత్నించాలన్నారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి విన్నవించి పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రయత్నిస్తామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని దేశ ఔనత్యాన్ని తెలంగాణ రాష్ట్రం ప్రపంచ దేశాలకు చాటే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు బాబులాల్, రవీంద్రబాబును ఘనంగా సన్మానించారు

# హెడ్ కానిస్టేబుల్‌కు రాష్ట్రపతి శౌర్య పతకం

- సీఎం చేతుల మీదుగా యాదయ్యకు ప్రదానం
- దొంగలను పట్టుకునే క్రమంలో 7 కత్తిపోట్లు




**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 15:** దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ (పిఎంజి)కి ఎంపికైన హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్యకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రదానం చేశారు. రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్లకు చెందిన చదువు యాదయ్య (2000 బ్యాచ్) సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని మియాపూర్ పోలీస్ స్టేషన్ క్రైమ్



విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. రామచంద్రాపురం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో యాదయ్య 2022 జూలై 26న చైన్ స్నాచర్లను పట్టుకోవడానికి వెంటపడ్డాడు. ఏడు కత్తిపోట్లకు గురైనప్పటికీ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అత్యంత ధైర్య సాహసాలను ప్రదర్శించినందుకు గత ఏడాది రాష్ట్రపతి శౌర్య పతకానికి ఎంపికయ్యాడు.

శుక్రవారం జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ యాదయ్యకు రాష్ట్రపతి శౌర్య పతకాన్ని ప్రదానం చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలను ఫణంగా పెట్టి నేరస్థులను పట్టుకున్న యాదయ్య సేవలను సీఎం అభినందించారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖకు ఇది గర్వకారణమని, ఇలాంటి ధైర్య సాహసాలను ప్రదర్శించే వారిని ప్రభుత్వం మరింతగా ప్రోత్సహిస్తుందని పోలీసు ఉన్నతాధికారులు ప్రశంసించారు. రాష్ట్రపతి శౌర్య పతకాన్ని సీఎం చేతుల మీదుగా అందుకున్న హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్యను సైబరాబాద్ కమీషనరేట్ ఉన్నతాధికారులు, పోలీస్ సిబ్బంది, మియాపూర్ ఇన్స్పెక్టర్ పి.శివ ప్రసాద్, డిఐ రమేష్ నాయుడు, ఎస్ఐలు, సహచర పోలీస్ సిబ్బంది చదువు యాదయ్యకు అభినందనలు తెలిపారు.

# మహనీయుల అడుగుజాడల్లో నడవాలి

- డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య
- తుర్కయాంజల్ సహకార సంఘంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్టు 15 (నవభూమి ప్రతినిధి):** దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేసిన మహనీయుల అడుగుజాడల్లో మనమంతా నడవాలని తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలో తుర్కయాంజల్ రైతు సేవా సహకార సంఘం ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వీరమరణం పొందిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. అనంతరం సొసైటీ ఆవరణలో తెలంగాణ ప్రభుత్వం పాక్స్, డీసీసీబీ, పీఏసీఎస్



చైర్మన్‌ల పదవీకాలాన్ని మరో 6 నెలలు పొడిగించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పాలకవర్గాల పదవీకాలం పొడిగింపు వల్ల మరింత కాలం రైతులకు సేవ చేసేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. రైతులు, ప్రజలకు సేవ చేసేందుకు తమ పదవి కాలం పొడగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తుర్కయాంజల్‌లో సొసైటీ వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి, డైరెక్టర్లు సంజీవ్ రెడ్డి, వంగేటి లక్ష్మా రెడ్డి, చేపల యాదగిరి, చెక్క లక్ష్మమ్మ, కార్యదర్శి వై రాందాస్ పాల్గొన్నారు.

# సభ్యుల సంక్షేమమే మా ధ్యేయం: కాప్రా ప్రెస్ క్లబ్

**కాప్రా,ఆగస్టు15,(నవభూమి న్యూస్):** ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ పాటు పడతామని అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహులు యాదవ్,దొమ్మాటి కిరణ్ కుమార్, కోశాధికారి యాటరాజులు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు ప్రసంగించారు. కాప్రా ప్రెస్ క్లబ్ బాధ్యతలు చేపట్టిన అతి తక్కువ కాలంలోనే సభ్యుల సహకారంతో ఇప్పటికే 15 లక్షల రూపాయల వ్యక్తిగత భీమా పాలసీ,ప్రతినెల సభ్యుల ఈఎస్ఐ 450 రూపాయల చెల్లింపులు,ప్రెస్ క్లబ్ గుర్తింపు కార్డుల పంపిణీ చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా క్లబ్బు సభ్యుల కుటుంబాలకు సుమారు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశామన్నారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న పది రోజుల్లో క్లబ్బు సభ్యులకు సంబంధించి ద్విచక్ర వాహన ఇన్సూరెన్స్,రైన్ కోట్,హెల్మెట్ తోపాటు పొల్యూషన్ చెకప్ చేపించడం జరుగుతుందన్నారు. సభ్యుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని లూసిడ్ దయాగ్నస్టిక్స్ సంయుక్తంగా 32 రకాల రక్త పరీక్షలను ఈ నెలాఖరులోగా పూర్తి చేస్తామని సభ్యులకు భరోసా ఇచ్చారు. ప్రతి ఉగాదికి సభ్యులకు 2016 రూపాయల నగదు పురస్కారం



అందజేస్తామన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి,క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏంపల్లి పద్మా రెడ్డి,బెలిదే అశోక్, గుమ్మడి హరిప్రసాద్,ముత్యం ముఖేష్ గౌడ్, రామచంద్ర మూర్తి,గంగి కృష్ణ కీర్తి,శ్రీనివాస్,ఆంజనేయులు,నరసింహ,శ్రీనివాస్,నరేష్,రోజా రాణి పాల్గొన్నారు